7th ANNIVERSARY CELEBRATIONS

# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 243 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | బుధవారం 24 ఏప్రిల్ 2024 | పేజీలు : 12 | వెల: 2/-




## అధికారంలోకి రాగానే విదేశీవిద్యకు జగన్ పేరు తొలగిస్తాం..

### నారా లోకేశ్

తుమ్మపూడిలో లోకేశ్ రచ్చబండ కార్యక్రమం

అధికారంలోకి రాగానే జగన్ రద్దుచేసిన పథకాలను తిరిగి తీసుకొస్తామన్న లోకేశ్

తనకు అవకాశం ఇస్తే మంగళగిరి నియోజకవర్గాన్ని దేశంలో నంబర్ వన్‌గా మారుస్తానన్న యువనేత

సమస్యలను లోకేశ్ దృష్టికి తీసుకెళ్లిన గ్రామస్థులు

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** విదేశీ విద్యకు గతంలో తాము అంబేద్కర్ పేరు పెడితే దానిని తొలగించి జగన్

వివరాలు 2లో..

# స్టీల్ ప్లాంట్ అంశంపై మాది రాజీలేని ధోరణి..



**విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్టీల్ ప్లాంట్ పునర్ వైభవం కోసం తమ ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషిచేస్తోందని, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వంపై నిరంతరంగా ఒత్తిడి చేస్తూనే ఉందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంటున్నారు. మంగళవారం మేమంతా సిద్ధం యాత్ర ప్రారంభానికి ముందు ఎండాడ వద్ద విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట సమితి నాయకులు సీఎం జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంలో స్టీల్ ప్లాంట్ విషయంలో తమది రాజీ లేని ధోరణి అని వాళ్లకు ఆయన స్పష్టం చేశారాయన. సీఎం జగన్‌ను కలిసిన సందర్భంలో.. విశాఖ ఉక్కు కర్మాగారం సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు కార్మిక సంఘాల నాయకులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "రాష్ట్ర ప్రభుత్వం, వైయస్సార్సీపీ కూడా స్టీల్ ప్లాంట్ విషయంలో కార్మికులకు అండగా నిలుస్తుంది. ఈ సమస్యపై మొదటిసారిగా కార్మికుల తరపున రాష్ట్ర ప్రభుత్వమే గళమెత్తింది. తొలిసారిగా ప్రధానికి లేఖ


వివరాలు 2లో..



## మహిళలకు రూ.పది లక్షలు వడ్డీ లేని రుణాలు

### సోలార్ విద్యుత్ సంస్కరణలు తీసుకొస్తాం ప్రజాగళం సభల్లో చంద్రబాబు

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** టిడిపి, జనసేన కూటమి అధికారంలోకి వస్తే డ్వాక్రా మహిళలకు రూ.పది లక్షలు వడ్డీలేని రుణం ఇస్తామని టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. అధికారంలోకి రాగానే ఇంటింటికీ కుళాయి ద్వారా తాగునీటి సరఫరా చేసేందుకు కృషి చేస్తామన్నారు. సోలార్ విద్యుత్ సంస్కరణలు తీసుకువస్తామని ప్రకటించారు. వ్యవసాయ పంపుసెట్లకు సోలార్ విద్యుత్‌ను అందిస్తామని, మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు అమ్మి అన్నదాతలు ఆదాయం సమకూర్చుకోవచ్చని తెలిపారు. వచ్చే నెల ఒకటో తేదీనే పింఛన్‌ను ఇంటి వద్ద పంపిణీ చేయాలని, శవ రాజకీయాలు చేయొద్దన్నారు. విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గం బండపల్లిలో మహిళా ప్రజాగళం, శ్రీకాకుళం జిల్లా పాతపట్నం, ఆమదాలవలసలో నిర్వహించిన



బహిరంగ సభల్లో ఆయన మాట్లాడారు. డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేశామన్నారు. యువత గంజాయికి అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, దీనికి వైసిపి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. మద్యం మత్తులో మహిళలపై దాడులు, వేధింపులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి విముక్త పాలనకు ప్రతి మహిళా కంకణం కట్టుకోవాలని కోరారు. వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉందని, అన్నదాతలు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, పంటలకు బీమా అమలు చేస్తామని, వ్యవసాయాధారిత పరిశ్రమలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని

వివరాలు 2లో..



## జగన్.. దేనికి సిద్ధం?

### మళ్లీ రూ.7లక్షల కోట్లు అప్పు చేయడానికా: షర్మిల

**బాపట్ల, విశ్వం వాయిస్ న్యూస్** ఐదేళ్లలో ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా ఇవ్వలేని జగన్.. మళ్లీ ప్రజల్ని మోసం చేయడానికి సిద్ధం అంటున్నారని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఎద్దేవా చేశారు. ప్రజల అవసరాలు పట్టించుకోని వైకాపా ఎమ్మెల్యేలకు జనం ఎందుకు ఓట్లు వేయాలని ప్రశ్నించారు.

వివరాలు 2లో..




## పతంజలికి సుప్రీంకోర్టు మరోసారి అక్షింతలు

ఆయుర్వేద సంస్థ పతంజలి సంస్థకి మరోసారి సుప్రీంకోర్టు అక్షింతలు వేసింది. ప్రజలను తప్పుపట్టించే విధంగా ప్రకటనలు ఇచ్చారని వేసిన పిటీషన్ పై విచారణ జరిగింది. అయితే ఈ సందర్భంగా రాందేవ్ బాబా తరుపున న్యాయవాది ముకుల్ రోహిత్గీ వాదించారు. ఇప్పటికే రాందేవ్ బాబా క్షమాపణలు చెప్పారని, 67 ప్రధాన న్యూస్ పత్రికల్లో ప్రకటనలు కూడా ఇచ్చారని తెలిపారు. క్షమాపణలు చెబుతూ ఇచ్చిన ప్రకటన చిన్న సైజు ఇవ్వడంపై సుప్రీరెకోర్టు అభ్యంతరం తెలిపింది. రానున్న విచారణకు బాలకృష్ణ, రాందేవ్ బాబా ఇద్దరూ హాజరు కావాలని ఆదేశించింది.

**ప్రకటనలపై...**

అయితే ఆయుర్వేద సంస్థ పతంజలి తమ ఉత్పత్తులకు సంబంధించిన ప్రకటనల సైజులోనే యాడ్స్ ఇచ్చారా? అని పతంజలి తరుపు న్యాయవాదిని ప్రశ్నించింది. పతంజలి ఆయుర్వేద ప్రొడక్ట్స్ పై ప్రకటనలు ప్రజలు తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సుప్రీంకోర్టును

వివరాలు 2లో..


## హైకోర్టులో వైసీపీ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుకు బిగ్ షాక్

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో అధికార వైసీపీ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుకు బిగ్ షాక్ తగిలింది. శిరోముండనం కేసులో విశాఖ ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పు అమలుపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. తోట త్రిమూర్తులు దాఖలు చేసిన పిటిషన్‌లో ఫిర్యాదుదారులను ప్రతివాదులుగా చేర్చాలని న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను మే మొదటి వారానికి కోర్టు వాయిదా వేసింది. కాగా, దళిత యువకులకు శిరోముండనం

వివరాలు 2లో..



## వాలంటీర్లపై హైకోర్టు కీలక ఆదేశాలు




వాలంటీర్లపై ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకూ ఎంతమంది వాలంటీర్లు రాజీనామా చేశారో వివరాలు ఇవ్వాలని కోరింది. రాజీనామాలు ఎంత మంది చేశారు? ఎంతమంది వాలంటీర్లు రాజీనామా చేయకుండా ఉన్నారో తెలపాలని కోరింది. ఈ మేరకు ఎన్నికల కమిషన్ కు ఏపీ హైకోర్టు ఆదేశించింది.

**ఆమోదించవద్దంటూ..**

వాలంటీర్ల రాజీనామాలను ఆమోదించవద్దని, ఎన్నికల కమిషన్ వారు ఎన్నికల విధుల్లో పాల్గొనకూడదని ఆదేశించడంతోనే వాలంటీర్లు కావాలని రాజీనామాలు చేస్తున్నారన్న పిటీషన్ పై విచారణ జరిగింది. అధికార పార్టీకి మేలు చేకూర్చడానికే వాలంటీర్లు రాజీనామా చేస్తున్నారని కూడా పిటీషనర్ తరుపున న్యాయవాది వాదించారు. వారు ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశముందని, యాభై ఇళ్లకు ఒక వాలంటీర్ కాబట్టి వారి ప్రభావం ఉండనుందని, వారి రాజీనామాలను ఆమోదించవద్దంటూ ఆదేశాలు జారీ చేయాలని పిటీషనర్ కోరారు. తదుపరి విచారణను హైకోర్టు వాయిదా వేసింది



## పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పవన్ కళ్యాణ్

వివరాలు 4లో..



# ఎడిటర్ వాయిస్

## విద్వేష 'గ్యారంటీ'

వ్యూహాలు, ఎత్తుగడలు ఫలించనప్పుడు సహనం కోల్పోతారు. భావదాడికి బదులు భౌతిక దాడికి దిగుతారు. యుద్ధాలకు కత్తులు నూరుతారు. అల్లర్లు సృష్టిస్తారు. మతం రంగు పులుముతారు.

అన్యాయంతో రాజ్యమేలు తారు. మోడీ విద్వేష ప్రసంగాలను చూస్తే దేశంలో అలాంటి పరిస్థితి కొట్టచ్చినట్టు కనిపిస్తున్నది. 'మోడీ గ్యారంటీ' పేరుతో మూడోసారి అధికారంలోకి రావాలని ఉవ్విళ్లూరుతున్న ప్రధాని విద్వేషమే ఎజెండాగా ప్రచారంలో 'దూసుకెళ్తున్నారు.' ఎవరైనా తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూపుతూ ముందుకు సాగుతారు. కానీ మోడీ మాత్రం దీనికి పూర్తి భిన్నం. ప్రజల మధ్య విద్వేషాలు పెంచడం, ప్రాంతాల ఐక్యతను దెబ్బతీయడం, మతాల పేరుతో చిచ్చుపెట్టడం! ఇంతకన్నా మోడీ-పరివారం ఏదైనా చేస్తే కదా చెప్పుకోవడానికి, ప్రజలకు వివరించడానికి?

ఇటీవల రాజస్థాన్లో ఎన్నికల సభలో పాల్గొన్న మోడీ ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశ సంపదను ముస్లింలకు పంపిణీ చేస్తుందని సంచలన వ్యాఖ్యలు చేశారు.ఆ పార్టీ నాయకులు అర్బన్ నక్సల్స్ మనస్తత్వం గలవారని 'మన తల్లులు, సోదరిమణుల మెడలోని మంగళసూత్రాలను కూడా వదలరు' అని అన్నారు. అంతటితో ఆగకుండా కాంగ్రెస్ వామపక్షాల కబంధ హస్తాలలో చిక్కుకుందని, దాని మెనిఫేస్టో అతి ప్రమాదకరంగా ఉందని వ్యాఖ్యానిం చారు. ఒక ప్రధాని ఎన్నికల సభలో మాట్లాడాల్సిన తీరు ఇదేనా? దేశంలో అత్యధిక మెజార్టీగల హిందువుల సంపదను ముస్లింలు ఏదో కాజేస్తారన్నట్టుగా మాట్లాడటం, వారిని శత్రువులుగా చిత్రీకరించడం చూస్తుంటే విద్వేషం తారాస్థాయికి చేరిందనడానికి ఇదో తార్కాణం.ఇది ఆయన నిరాశ నిస్పృహలకు నిదర్శనం.

పదేండ్లపాటు దేశాన్ని పాలించిన మోడీ తాను ప్రజలకు చేసిన అభివృద్ధి ఇది అని సూటిగా చెప్పలేక పోతున్నాడు. పెరిగిన నిరుద్యోగం, పెచ్చుమీరిన అసమానతలు, మణిపూర్ మంటలు, పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ భారం, వ్యవసాయ నల్లచట్టాలు, కార్మికుల శ్రమదోపిడీ, కార్పొరేట్లకు రాయితీ, ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకకరణ, ఇలా చెప్పుకుంటూపోతే మోడీ పాలనలో వైఫల్యాలే అన్నీ. అందుకే ఇండియా కూటమి నేతలు బీజేపీ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల మధ్య ఐక్యత, లౌకికతత్వం, సామరస్యతను పెంచేందుకు పోరాడుతున్నారు. వారిలా ముందుకు సాగితే నాలుగు వందల సీట్ల కల కల్ల అవడం ఖాయమనే భావనతో మోడీ మతాన్ని అడ్డం పెట్టుకుని సెంటిమెంట్ను రెచ్చగొడుతున్నాడు. ఆయన విద్వేషపూరిత ప్రసంగాల ధోరణి వెనుక ఉన్న ఎజెండా అంతా కూడా ఇలాగే ఉన్నది. ఇది మన రాజ్యాంగ స్ఫూర్తి, ఎన్నికల నిబంధనావళి, సుప్రీంకోర్టు మార్గదర్శకాలకూ కూడా పూర్తి విరుద్ధం. ప్రధాని స్థాయిలో ఉన్న నేత స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను పెంపొందించాల్సింది పోయి విద్వేషపు పునాదులపై 'సార్వత్రిక' సమరం చేయడం పూర్తి అప్రజాస్వామిక చర్య.

మోడీకి ఒక ప్రాంతం, ఒక రాష్ట్రం, ఒక చోటు అనే తేడా ఏమీ లేదు. ఎక్కడ ప్రచారంలో పాల్గొన్నా మత ఆధారితంగానే మాట్లాడుతున్నాడు. విపక్షాలను టార్గెట్ చేస్తూ బీజేపీకి మతం ఒక రాజకీయ అస్త్రంగా ఉపయోగిస్తున్నాడు. అది బీహార్ అయినా, రాజస్థాన్ అయినా, ఉత్తరప్రదేశ్ అయినా, ఇండియా కూటమిలో ఉన్న వాళ్లపైనే దాడి ఎక్కుపెట్టాడు. వాస్తవానికి అయోధ్య ప్రాణ ప్రతిష్ట కార్యక్రమ ఆహ్వానంపై సీపీఐ(ఎం) నేత సీతారాం ఏచూరి పూర్తి క్లారిటీ ఇచ్చారు. మత ప్రాదికన చేసే కార్యక్రమాలకు హాజరు కాబోమని చెప్పారు. అయినా కూడా విపక్షాలపై మోడీ 'రామ బాణం' ఓట్ల లబ్ధికి కాకపోతే దేనికి సంకేతం?

'మసీదులు, చర్చిలు, ఆలయాలు లేదా ఇతర ఆరాధనా స్థలాలను ఎన్నికల ప్రచారా లకు వేదికలుగా ఉపయోగించరాదు.' అని ఎన్నికల ప్రవర్తనా నియమావళి పేర్కొంటోం ది. కానీ అయోధ్యలో రాముడికి గుడి కట్టించి, ప్రాణప్రతిష్ట చేసిన వారికే ఓటు వేయాల్సిం దిగా మోడీ తన ప్రసంగాల్లో ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇది ఎన్నికల ప్రవర్తనా నియమా వళిని ఉల్లంఘించడమే. ఆవే చేలోకి దిగిన తర్వాత దూడలు రెచ్చిపోవా? ఇంతకాలం ఆధిపత్య హిందూత్వ కార్యచరణను చాపకింద నీరులా తీసుకెళ్లిన కాషాయ నేతలు నేడు బహిరంగంగానే మతపరమైన ఎజెండాతో ముందుకు సాగుతున్నారు. మొదటి దశకే మోడీ రెచ్చిపోవడం చూస్తే ఆయన, ఆయన పార్టీ ఫ్రస్టేషన్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. దేశ ప్రజలు జాగ్రత్తగా ఉండాల్సిన సమయ మిది. తేడా వస్తే గనుక మోడీ ప్రజలకిచ్చే 'గ్యారంటీ' భవిష్యత్తులో విద్వేషమేనన్న సంగతి మరువకూడదు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# పవన్ అప్పుల చిట్టా రూ. 46,70,00,000

పోలింగ్ గడువు సమీపిస్తోన్న నేపథ్యంలో- రాష్ట్రంలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల ప్రచార వేడి ఉధృతంగా కొనసాగుతోంది. అన్ని పార్టీలు తమ ప్రచార కార్యక్రమాల తీవ్రతను పెంచాయి.

అదే సమయంలో నామినేషన్ల పర్వం కూడా జోరెత్తింది. మూడొంతులకు పైగా అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

నామినేషన్లను దాఖలు చేయడానికి ఈ నెల 25వ తేదీ తుది గడువు. నామిషన్లను వేయడానికి ఇంకో రెండు రోజులే మిగిలివుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.



కొద్దిసేపటి కిందటే జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఆ సమయంలో ఆయన వెంట తెలుగుదేశం పార్టీకి చెందిన పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ఎన్ వర్మ, నాగబాబు ఉన్నారు. అంతకుముందు భారీ ర్యాలీగా పవన్ కల్యాణ్ రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి తరలివచ్చారు.

గొల్లప్రోలు టౌన్ ఎంట్రీ హైవే వద్ద పవన్ కల్యాణ్ నామినేషన్ ర్యాలీ ప్రారంభమైంది. గొల్లప్రోలు ఎమ్మార్వో కార్యాలయం, సూరీడు చెరువు, పిఠాపురం దూళ్ల సంత, చర్చి సెంటర్, పిఠాపురం బస్టాండ్, ఉప్పాడ బస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి, పోలీస్ స్టేషన్ రోడ్ మీదుగా ఈ ర్యాలీ సాగింది. అనంతరం ఎస్‌వీఎస్ఎన్ వర్మ, నాగబాబుతో కలిసి రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకున్నారు. నామినేషన్ పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన అందజేసిన అఫిడవిట్‌లో ఆస్తుల వివరాలను పొందుపరిచారు. 46,70,00,000 రూపాయల మేర అప్పులు ఉన్నట్లుగా చూపించారు. 15 మంది దగ్గర ఈ మొత్తాన్ని లోన్లు/డ్యూస్‌గా తీసుకున్నట్లు తెలియజేశారాయన. అవన్నీ కూడా పర్సనల్ లోన్లుగా పొందుపరిచారు.

ఈ 15 మందిలో పవన్ కల్యాణ్ వదిన, మెగాస్టార్ చిరంజీవి భార్య కొణిదెల సురేఖ పేరు సైతం ఉంది. 2,00,00,000 రూపాయల మేర పర్సనల్ లోన్ తీసుకున్నట్లు పవన్ కల్యాణ్ ఈ అఫిడవిట్ ద్వారా వెల్లడించారు. కొందరు నిర్మాతలు, చిత్ర నిర్మాణ సంస్థల పేర్లు కూడా ఇందులో ఉన్నాయి.

పవన్‌కు పర్సనల్ లోన్ ఇచ్చిన వారి జాబితాలో- విజయలక్ష్మి వీఆర్- రూ.8,00,00,000, హారిక అండ్ హాసిని క్రియేషన్స్- రూ.6,35,00,000, లీడ్ ఐటీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్- రూ. 6,00,00,000, ఎంవీఆర్ఎస్ ప్రసాద్- రూ. 3,50,00,000, యెర్నేని నవీన్- రూ. 5,50,00,000 లోన్లు పవన్ పేరు మీద ఉన్నాయి.

ఎం ప్రవీణ్ కుమార్- రూ.3,00,00,000, మైత్రీ మూవీ మేకర్స్- రూ.3,00,00,000, శ్రీ యశ్వంత్ ఫైనాన్షియర్స్- రూ.3,00,00,000, రాహుల్ కుందవరం- రూ.2,80,00,000, ఎంవీఆర్ఎస్ ప్రసాద్ (హిందూ అన్‌డివైడెడ్ ఫ్యామిలీ)- రూ.2,00,00,000, కొణిదెల సురేఖ- రూ.2,00,00,000, కోటింరెడ్డి సాహిత్యరెడ్డి- రూ. 50,00,000, లింగారెడ్డి లలిత- రూ. 50,00,000, ఏ దయాకర్- రూ.45,00,000, డీవీవీ ఎంటర్‌ప్రైజెస్- రూ.10,00,000ల మేర పర్సనల్ లోన్స్ తీసుకున్నారు పవన్.

## 2 రోజులు ఎండలు.. 4 రోజులు వానలు.. ఏపీ వెదర్ రిపోర్ట్ ఇదిగో.!


రోజురోజుకూ సూర్యుడు తన విశ్వరూపాన్ని చూపిస్తున్నాడు. ఉక్కపోత, ఎండవేడిని జనాలు తాళలేకపోతున్నారు. మంగళవారం నంద్యాల జిల్లా చాగలమర్రిలో 45.1 డిగ్రీలు, విజయనగరం జిల్లా జామిలో 44.9 డిగ్రీలు, వైయస్సార్ జిల్లా ఖాజీపేటలో 44.6 డిగ్రీలు, కర్నూలు జిల్లా వగరూరులో 44.2 డిగ్రీలు, అనకాపల్లి జిల్లా దేవరపల్లెలో 44.1 డిగ్రీలు, అనంతపురం జిల్లా తెరన్నపల్లిలో 43.8 డిగ్రీలు, శ్రీకాకుళం జిల్లా సారవకోట, అల్లూరి జిల్లా కొండైగూడెంలో 43.7 డిగ్రీలు, తూర్పుగోదావరి జిల్లా నాగంపల్లిలో 43.5 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే 66 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 84 మండలాల్లో వడగాల్పులు వీచాయన్నారు. బుధవారం 46 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 143 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని.. ఎల్లుండి 47 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 109 వడగాల్పులు వీచే అవకాశం ఉన్నట్లు విపత్తుల సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్ తెలిపారు. శ్రీకాకుళం 13 , విజయనగరం 19 , పార్వతీపురంమన్యం 11 , అనకాపల్లి 3 మండలాల్లో తీవ్రవడగాల్పులు వీచే అవకాశం ఉందన్నారు.

**రేపు వడగాల్పులు వీచే అవకాశం ఉన్న మండలాలు(143):-**

శ్రీకాకుళం16 , విజయనగరం 6, పార్వతీపురంమన్యం 4, అల్లూరిసీతారామరాజు 9, విశాఖపట్నం 3, అనకాపల్లి 15, కాకినాడ 18, కోనసీమ 9, తూర్పుగోదావరి 19, పశ్చిమగోదావరి 4, ఏలూరు 12, కృష్ణా 6, ఎన్టీఆర్ 5, గుంటూరు 13, పల్నాడు 2, బాపట్ల 1, తిరుపతి జిల్లా గూడూరు మండలంలో వడగాల్పులు వీచే అవకాశం ఉందన్నారు. ప్రజలు వీలైనంతవరకు ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇంట్లోనే ఉండాలి. వృద్దులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలి. డీహైడ్రేట్ కాకుండా ఉండటానికి %ఉ=ూ% (ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్), ఇంట్లో తయారుచేసిన పానీయాలైన లస్సీ, నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు మొదలైనవి తాగాలని విపత్తుల సంస్థ ఎండి కూర్మనాథ్ సూచించారు.

## గాల్లో ఢీకొన్న 2 హెలికాప్టర్లు.. 10 మంది సైనికులు మృతి..

మలేషియాలో ఘోర ప్రమాదం జరిగింది. లుముత్ ప్రాంతంలో రెండు హెలికాప్టర్లు గాల్లో ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఇప్పటి వరకు 10 మంది మృతి చెందినట్లు సమాచారం.



ఈ రెండు హెలికాప్టర్లు కూడా మలేసియా ఆర్మీకి చెందినవని తెలుస్తోంది. రెండు హెలికాప్లర్లలో కలిపి.. మొత్తం పది మంది సిబ్బంది ఉండగా.. ప్రాథమిక సమాచారం ప్రకారం ఎవరూ ప్రాణాలతో బయటపడలేదు. అందరూ చనిపోయారు. రాయల్ మలేషియా నావికాదళం వార్షిక ఈవెంట్ కోసం రిహార్సల్స్ నిర్వహిస్తుండగా ఈ ఘటన జరిగింది.రాయల్ మలేషియా నేవీ (ఆర్ఎంఎన్) స్థావరంలో వార్షిక ఈవెంట్ కోసం రిహార్సల్స్ జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే రెండు హెలికాప్టర్లు ఢీకొన్నాయి. ప్రమాదానికి గురైన హెలికాప్టర్లను హెచ్ఓఎం ఎం503-3, ఫెన్నెక్ ఎం502-6గా గుర్తించారు. ప్రమాదం తర్వాత ఒక హెలికాప్టర్ రన్నింగ్ ట్రాక్‌పై కూలిపోయింది. మరో చాపర్ స్విమ్మింగ్ పూల్‌లో పడిపోయింది. ప్రస్తుతం ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బాధితులంతా అక్కడికక్కడే మృతి చెందారని.. వారిని గుర్తించేందుకు లుముత్ ఆర్మీ బేస్ ఆసుపత్రికి తరలించినట్లు నౌకాదళం తెలిపింది.ప్రమాద సమయంలో ఒక హెలికాప్టర్‌లో ఏడుగురు..మరో చాపర్‌లో ముగ్గురు ఉన్నారన.. వీరిలో ఎవరూ ప్రాణాలతో బయటపడలేదని అధికారులు వెల్లడించారు. స్థానిక కాలమానం ప్రకారం 09:50 గంటలకు (02:10 %దీూ%) ఈ ప్రమాదం గురించి సమాచారం అందిందని రాష్ట్ర అగ్నిమాపక, రెస్క్యూ విభాగం తెలిపింది. ఈ ఘటనపై దర్యాప్తు జరిపేందుకు కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు మలేసియా నౌకాదళం తెలిపింది. హెలికాప్టర్ ప్రమాదంలో సైనికులు చనిపోవడంతో మలేషియాలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## అధికారంలోకి రాగానే విదేశీవిద్యకు జగన్ పేరు తొలగిస్తాం.. నారా లోకేశ్

(మొదటిపేజీ తరువాయి)

తన పేరు పెట్టుకున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. తాము అధికారంలోకి రాగానే తిరిగి పేరు మారుస్తామని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ ఉదయం మంగళగిరి నియోజకవర్గంలోని తుమ్మపూడిలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడుతూ ప్రజలు ఆశీర్వదిస్తే మంగళగిరి నియోజకవర్గాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. గతంలో రూ. 200 ఉన్న పెన్షన్‌ను చంద్రబాబు రూ. 2 వేలు చేశారని, అన్న కేంటీన్లతో పేదల ఆకలి తీర్చారని, బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు, పెళ్లికానుక, చంద్రన్న బీమా, విదేశీ విద్య వంటి ఎన్నో పథకాలను చంద్రబాబు తీసుకొచ్చారని గుర్తుచేశారు. జగన్ అధికారంలోకి వచ్చాక వాటన్నింటినీ రద్దు చేశారని మండిపడ్డారు. కూటమి అధికారంలోకి రాగానే తిరిగి అవన్నీ ప్రవేశపెడతామని హామీ ఇచ్చారు. తాము అధికారంలోకి వస్తే ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్‌ను రద్దుచేస్తామంటూ వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వారి మాటలు నమ్మవద్దని, ముస్లింలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని పేర్కొన్నారు.

**లోకేశ్ దృష్టికి సమస్యలు**

ఈ సందర్భంగా తుమ్మపూడి గ్రామస్థులు తమ సమస్యలను లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గ పరిధిలో ఉన్నత ఉద్యోగాలకు శిక్షణ ఇచ్చేలా ఫ్రీ కోచింగ్ సెంటర్ ఏర్పాటుచేయాలని, పనుల్లేక తాపీపనివారు ఇబ్బందులు పడుతున్నారని, గీతకార్మికులను ఆదుకోవాలని, మంగళగిరి-తెనాలి రహదారి నిర్మించాలని, ముస్లింల శ్మశానవాటికకు రహదారి నిర్మించాలని, డ్రైనేజీ నిర్మించాలని, చిలువూరు గేటు దగ్గర మూసివేసిన ప్రభుత్వ పాఠశాలను తిరిగి ప్రారంభించాలని, ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ అమలుపై నెలకొన్న అపోహలు తొలగించాలని, ఇళ్లులేని పేదలకు స్థలాలు ఇవ్వాలని కోరారు. వారికి లోకేశ్ స్పష్టమైన హామీ ఇచ్చారు. అలాగే, మద్యం దుకాణాల్లో గీతకార్మికులకు రిజర్వేషన్ కల్పిస్తామని తెలిపారు. 117 జీవో రద్దు చేసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తామని, అర్హులైన పేదలందరికీ పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు.

రాష్ట్రంలో ఈ ఐదేళ్లలో జె-బ్రాండ్ మద్యం అమ్మకాలు చేసిన వారి వివరాలు తమ దగ్గర ఉన్నాయని, వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలో పరిపాలన గాడి తప్పిందని, అన్ని వ్యవస్థలను జగన్ నాశనం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో వేలాది ఎకరాలను 22-ఎలో పెట్టి ఆక్రమించుకున్నారని, ఇది ఒక పెద్ద కుంభకోణమని ఆరోపించారు. ఉద్యోగులకు పెండింగ్ బకాయిలు చెల్లిస్తామని, పెన్షనర్లకు ఒకటో తేదీనే పెన్షన్ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. జగన్‌మోహన్‌రెడ్డి రివర్స్ పిఆర్‌సిని తెచ్చారని, తాము అధికారంలోకి వస్తే పిఆర్‌సిని ముందుకు తీసుకెళ్లే బాధ్యత తీసుకుంటామని చెప్పారు. తండ్రి ఆస్తిని చెల్లికి అప్పుగా ఇచ్చిన వ్యక్తి మహిళలకు ఇంకేం న్యాయం చేస్తారని జగన్‌ను ఉద్దేశించి విమర్శించారు. సూపర్‌సిక్స్ పథకాల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడు, విజయనగరం ఎంపి అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు, గజపతినగరం అసెంబ్లీ అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు, పాతపట్నం, ఆమదాలవలస అసెంబ్లీ అభ్యర్థులు మామిడి గోవిందరావు, కూన రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ అంశంపై మాది రాజీలేని ధోరణి..

కూడా రాశాం. అంతేకాదు.. స్టీల్ ప్లాంట్ కర్మాగారం అంశంపై పరిష్కారాలు కూడా సూచించాం. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం కూడా చేశాం. .. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం, వైఎస్సార్‌సీపీ పార్టీది రాజీలేని ధోరణి. ఎన్నికలొచ్చేసరికి ప్రతిపక్ష పార్టీలన్నీ ఇప్పుడు జట్టుకట్టాయి, కూటమిగా ఏర్పడ్డాయి. స్టీల్ ప్లాంట్ విషయంలో ప్రతిపక్షాలు నైతికతను, విలువలను విడిచిపెట్టాయి. స్టీల్ ప్లాంట్ విషయంలో వారి వైఖరి ఏంటో బయటపడింది. శాశ్వతంగా ఇనుప ఖనిజం గనులు కేటాయింపుతో ప్లాంట్ పరిస్థితి మెరుగుపడుతుంది. మిగతా అంశాలు దీనివల్ల పరిష్కారం అవుతాయి.. .. విశాఖ స్టీల్ ప్లాంట్ పునర్ వైభవానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వంపై నిరంతరంగా ఒత్తిడి తీసుకు వస్తూనే ఉన్నాం. ఈ ఎన్నికల్లో కార్మికుల మద్దతు కోరే నైతికత %ూ=జూ%కే ఉంది. ఎన్నికల వేళ పార్టీ అభ్యర్థులకు అండగా నిలవాలని కోరుతున్నాను అని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట సమితి నాయకులకు సీఎం జగన్ విజ్ఞప్తి చేశారు.

**మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ..**

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు మేము వ్యతిరేకం. స్టీల్ ప్లాంట్ పై మా వైఖరిలో ఏ మార్పు లేదు. మేము కన్సెంటు ఇవ్వలేదు కాబట్టే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగిందని సీఎం జగన్ చెప్పారు. ఉద్యమానికి మొదటి నుంచి వైఎస్సార్‌సీపీ అండగా ఉంది. ఇకపై కూడా ప్రభుత్వ సహకారంతోనే ఉద్యమం జరుగుతుంది. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రధానమంత్రికి సీఎం జగన్ ఇప్పటికే రెండుసార్లు లేఖలు రాశారు. అసెంబ్లీలో తీర్మానం కూడా చేశారు. కేంద్రంలో బీజేపీకి సంపూర్ణ మెజార్టీ రాకూడదని మేం కోరుకుంటున్నాం.

## మహిళలకు రూ.పది లక్షలు వడ్డీ లేని రుణాలు

(మొదటిపేజీ తరువాయి)

పంట ఖర్చులు తగ్గిస్తామని చెప్పారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొమ్మిదిసార్లు కరెంటు ఛార్జీలు పెంచారని, గతంలో రూ.200 వస్తే, ప్రస్తుతం రూ.వెయ్యి దాటి వస్తోందని వివరించారు.

# జగన్.. దేనికి సిద్ధం?

## మళ్లీ రూ.7లక్షల కోట్లు అప్పు చేయడానికా: షర్మిల

(మొదటిపేజీ తరువాయి)

బాపట్ల జిల్లా కర్లపాలెంలో జరిగిన బహిరంగసభలో ఆమె ప్రసంగించారు. బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి ఇసుక మాఫియాగా మారారని, ఖాళీ స్థలం కనిపిస్తే కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. పేదల ఇళ్ల స్థలాలకు భూముల కొనుగోలు పేరిట భారీ దోపిడీ చేశారని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా వచ్చి ఉంటే యువతకు ఉద్యోగాలు వచ్చేవని, హోదా పేరుతో జగన్ ఓట్లు వేయించుకున్నారే తప్ప దాని గురించి కేంద్రాన్ని ఒక్కసారి కూడా నిలదీయలేదని మండిపడ్డారు. పులి పులి అని చెప్పుకొనే జగన్ .. పిల్లిలా మారి భాజపా కొంగు పట్టుకొని తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. రైతుల సంక్షేమాన్ని ఏ మాత్రం పట్టించుకోని జగన్.. వైఎస్ వారసుడు ఎలా అవుతారని ప్రశ్నించారు. ఎన్నికల వేళ సిద్ధం అంటున్నారు దేనికి.. మళ్లీ రూ.7లక్షల కోట్లు అప్పు చేయడానికి సిద్ధమా? అని ప్రశ్నించారు. జగన్ స్వయంగా తయారు చేసిన మద్యం రాష్ట్రంలో అమ్ముతున్నారని, చిత్రవిచిత్రమైన పేర్లతో నాసిరకం మద్యాన్ని అమ్మి ప్రజల్ని చంపేస్తున్నారని ధ్వజమెత్తారు. ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తామన్న జగన్.. ఐదేళ్లలో ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా ఎందుకు ఇవ్వలేకపోయారని నిలదీశారు. మెగా డీఎస్సీ నిర్వహిస్తామని, ఎన్నికలకు రెండు నెలల ముందు దగా డీఎస్సీ వేశారని మండిపడ్డారు.

## పతంజలికి సుప్రీంకోర్టు మరోసారి అక్షింతలు

(మొదటిపేజీ తరువాయి)

ఆశ్రయించింది. దీంతో పతంజలి ప్రొడక్ట్స్ కు చెందిన బాలకృష్ణ, రాందేవ్ బాబాకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 30వ తేదీకి విచారణ వాయిదా వేసింది.

## హైకోర్టులో వైసీపీ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుకు బిగ్ షాక్

(మొదటిపేజీ తరువాయి)

కేసులో త్రిమూర్తులుతో పాటు మరో 8 మందికి 18 నెలల జైలు శిక్ష విధిస్తూ ఈ నెల 16వ తేదీన విశాఖ కోర్టు సంచలన తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. దీంతో విశాఖ కోర్టు తీర్పును తోట త్రిమూర్తులు హైకోర్టులో సవాల్ చేశారు. విశాఖ కోర్టు తీర్పు అమలుపై స్టే ఇవ్వాలని ఆయన పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఇవాళ విచారణ జరిపిన న్యాయస్థానం తోట త్రిమూర్తులు అభ్యర్థనను తోసిపుచ్చి.. విశాఖ కోర్టు తీర్పు అమలుపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది.

## ప్రత్తిపాడు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థినిగా వరుపుల సత్యప్రభ నామినేషన్ దాఖలు చేశారు



**ఏలేశ్వరం. ప్రత్తిపాడు .ఏప్రిల్ 23 .విశ్వ వాయిస్ న్యూస్...**
కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థినిగా వరుపుల సత్యప్రభ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో టిడిపి,బిజెపి,జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మండుటెండలోనూ భారీగా అభిమానుల తరలిరావడంతో ప్రత్తిపాడు నియోజకవర్గంలో ప్రధాన రహదారులు పసుపు మయం అయిపోయాయి. పసుపు దండుకు జనసేన,బిజెపి అభిమానులు తోడవడంతో కథనోత్సాహంతో ముందుకు కదిలారు. సత్యప్రభ రాజా స్వగ్రామం పెదశంకర్లపూడి నుండి భారీ ర్యాలీతో వేలాది మందితో నియోజకవర్గం చుట్టముట్టి ప్రత్తిపాడు ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ నామినేషన్ కు వచ్చిన జనాలని చూస్తే ఎన్డీఏ కూటమి అభ్యర్థినిగా తన గెలుపు తథ్యం అని సత్యప్రభ ధీమా వ్యక్తం చేశారు. దివంగత నేత వరుపుల రాజా ఆశయ సాధన కోసం పనిచేస్తూ ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షులు చిలుకూరి రామకుమార్ మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గ కూటమి అభ్యర్థి సత్యప్రభ నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా జరిగిందన్నారు. కేంద్రంలో ఎన్డీఏ భాగస్వామ్యంతో బిజెపి ప్రభుత్వం,ఏపిలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తాయన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం సహకారంతో సత్యప్రభకు అండగా ఉంటూ ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## నాయకులకు కార్యకర్తలకు ఎల్లపుడూ అండగా ఉంటాను..టిడిపి కో కో ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి)



**కాకినాడ రూరల్ విశ్వంవాయిస్ న్యూస్:** కాకినాడ జి.పి.టి ఎదురుగా తిరుమల ఫంక్షన్ హాల్ నందు రూరల్ టిడిపి కో కో ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి) ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలతో ఆత్మీయ కలయిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి పార్టీ అభ్యర్థి పంతం నానాజీ హాజరయ్యారు. రాష్ట్ర భవిష్యత్ దృష్ట్యా కూటమి తో ఎన్నికలకు వెళుతున్నామని, వైసిపి నీ గద్దె దించే లా కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పని చేయాలని, రాబోవు కాలంలో ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు నాయకత్వం లోనే రాష్ట్ర భవిష్యత్ ఉందని ప్రజలు విశ్వసిస్తున్నన్నారు. టిడిపి నాయకులకు కార్యకర్తలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా అందుబాటు లా ఉండి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ మండలం అధ్యక్షులు రాందేవు సీతయ్య దొర, కరప అధ్యక్షులు దేవు వెంకన్న, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొల్లబత్తు అప్పారావు, కరప మాజీ ఎంపీపీ గుల్లపల్లి శ్రీనివాస్, కాకర్లపల్లి చలపతిరావు,రజకుల సంఘం జిల్లా అధ్యక్షుడు తాతపూడి రామకృష్ణ, మట్ట ప్రకాష్ గౌడ్,కౌజు నెహ్రూ, కామేష్, కొండ వినాయక్, ఎజల బాబ్జి, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అమలాపురం చాంబర్ ఆఫ్ కామర్స్ సర్వ సభ్య సమావేశం



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
చాంబర్ ఆఫ్ కామర్స్ సర్వ సభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రతినిధి కర్రి రామస్వామి (దత్తుడు) ముఖ్య అతిథిగా పాల్గొని వ్యాపార సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వంలో ఉన్న ఇబ్బందులు అడిగి ఎన్డీఏ ప్రభుత్వానికి మీ సహకారం అందించవలసిందిగా ఛాంబర్ సభ్యులు కోరారు. ఓటు హక్కు తో మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ఛాంబర్ గౌరవ అధ్యక్షులు అల్లాడ స్వామి నాయుడు చాంబర్, అధ్యక్షులు బోణం సత్య వరప్రసాద్ సెక్రెటరీ కొమ్మూరి వెంకటాచల ప్రసాద్, ట్రెజరర్ దొమ్మేటి సాయిబాబు ముఖ్య సలహాదారులు నల్లా పవన్, చింతలపూడి సత్తిబాబు బొర్రా వెంకటేశ్వరావు, రేకపల్లి సూరిబాబు వాసిరెడ్డి సుబ్రమణ్యేశ్వర రావు మేడిచర్ల త్రిమూర్తులు ద్వారంపూడి సత్యనారాయణ రెడ్డి తాళాబత్తుల చిన్నబాబు గున్నిశెట్టి వల్లి బాబా వర్రే బాబి గోకరకొండ గంగన్న స్వామి అనుపోజు శ్రీను తట్టవర్తి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

## చింతాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో పాల్గొన్న బత్తుల వెంకటలక్ష్మి



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలో జరిగిన చింతాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటీ మెంబర్ బత్తుల వెంకటలక్ష్మి పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదములు స్వీకరించి అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు , జనసైనికులు పాల్గొన్నారు.

# 48వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**
పేదలను ధనికులుగా చేయడమే తమ కూడమి ప్రధాన అజెండాగా పెట్టుకుందని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 48వ డివిజన్‌లో స్థానిక టీడీపీ నాయకులు కానేటి ప్రభుదాసు, కానేటి కృపామణి, అజ్జరపు రమేష్ తదితరుల ఆధ్వర్యంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా సదరు డివిజన్‌లోని అమ్మ వారి ఆలయంలో ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి భారీ జనసందోహంతో బయలుదేరి ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరించి త్వరలో జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి తనను ఎమ్మెల్యేగా, కమలం గుర్తుపై ఓట్లు వేసి దగ్గుబాటి పురంధేశ్వరిని ఎంపీగా గెలుపించాలని కోరారు. మరో మారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి జగన్ ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో ప్రజలకు మనశ్శాంతి ఉండదన్నారు. పరోక్ష మార్గంలో దోచుకో... దాచుకో నినాదంతో పాలన సాగించిన జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అయితే ప్రత్యక్ష దోపిడీకి పూనుకుంటారన్నారు. ప్రజా సంక్షేమ పాలన కూటమి అధికారంతోనే సాధ్యమన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందాలంటే తమ కూటమితోనే సాధ్యమన్నారు. ఇక రాజమండ్రి విషయానికి వస్తే మన ప్రాచీన నగరాన్ని టూరిజం హబ్ తీర్చిదిద్దుతామన్నారు. నేరాల నియంత్రణకు ప్రత్యేక రక్షణ ఏర్పాట్లు చేస్తామన్నారు. క్రీడా కారుల కోసం మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. నిరుద్యోగ యువత కోసం ఉపాధి అవకాశాలు వచ్చేలా చేస్తామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రానున్న ఎన్నికలో ప్రజలు ఓటు అనే ఆయుధంతో వైసీపీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ కార్పొరేటర్లు, అభిమానులు, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నగరాభివృద్ధిపై చర్చకు మేం సిద్ధం..

## సవాల్‌కు మీరు సిద్ధమా ? - రుడా చైర్మన్ రౌతు, పాలిక



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**
రాజమండ్రి నగర అభివృద్ధిపై తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని, అలాగే టీడీపీ వారు తమతో చర్చకు సిద్ధమా అని వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు సవాల్ విసిరారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము మాత్రమే నగరాన్ని ఎక్కువగా అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న తెదేపా వారు దీనిపై బహిరంగ చర్చకు రావాలని కోరారు. తెదేపా ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు నగర అభివృద్ధిపై అసత్యాలు మాట్లాడుతున్నారని రౌతు ఆక్షేపించారు.

నగరంలో జరిగిన అభివృద్ధికి ఎంపీ భరత్ రామ్ చేసిన కృషి ప్రజలందరి అభిమానం పొందిందని తెలిపారు. తెదేపా హయాంలో దుర్గంధ భూయిష్టమైన కంబాల చెరువు పార్కను ఎంపీ భరత్ రామ్ సంస్కరించి, దానిని పరిశు భ్రమైన సుందరనందన వనంగా తీర్చిదిద్దారని గుర్తు చేశారు. ఇప్పుడు అది ముంపు నివారణకు స్టోరేజ్ ట్యాంకుగాను,మరో వైపు పర్యాటక ప్రాంతంగా అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. తిలక్ రోడ్డు నుంచి వచ్చే ముంపు నీరు నివారణ కోసం 4ఎకరాల తెలికుల చెరువు ప్రాంతాన్ని కేటాయించి స్టోరేజ్ ట్యాంకుగా మార్చిన కృషి మాదేనని రౌతు ప్రస్తావించారు. స్వాతంత్ర్య ఉద్యమ సంఘటిత స్ఫూర్తిని గుర్తు చేస్తూ కంబాల చెరువు సెంటర్ లో దండి సత్యాగ్రహం విగ్రహ సమూహం ఏర్పాటు భరత్ రామ్ లోని దేశభక్తికీ, ఒకానొక జాతీయతా దృక్పథానికి ఉదాహరణ అని అన్నారు.

ఇంకా ఈట్ స్ట్రీట్,హ్యాపీ స్ట్రీట్,లాలా చెరువు లోని గ్లో గార్డెన్ ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చక్కటి ఆహార కేంద్రాలకు,విజ్ఞాన వినోద, పర్యాటక సంతోషాలకు వేదిక పురోగమిస్తుంటే వీటిపై తెదేపా వారు భాష్యాలు చెపుతూ ప్రజలను తప్పు దారి పుట్టిస్తున్నారని ఆక్షేపించారు. ఇటీవల రాజమండ్రిలో జరిగిన సీఎం జగన్ రోడ్ షో చూడ్డానికి ప్రజలు ఎండను సైతం లెక్క చేయకుండా అసంఖ్యాకంగా తరలి వచ్చారంటే అందుకు కారణం పేద ప్రజలకు జగన్ ప్రభుత్వం అందించిన సంక్షేమ కార్యక్రమాల పట్ల ఉన్న కృతజ్ఞతే కారణమని రౌతు గుర్తు చేశారు. అదే రీతిలో ఎమ్మెల్యేగా భరత్ రామ్ నామినేషన్ కార్యక్రమానికి ప్రజలు విశేష రీతిలో తరలి రావడం వెనుక ఆయన నగరానికి అందించిన పలు అభివృద్ధి కార్యక్రమాలే కారణమని రౌతు చెప్పారు. గౌడ,శెట్టి బలిజ,శ్రీ శయన,యాత,ఈడిగ సంఘ మాజీ అధ్యక్షుడు పాలిక శ్రీనివాస్ మాట్లాడుతూ భరత్ ఎమ్మెల్యేగా అధిక మెజారిటీతో గెలుస్తారనే దానికి నిన్న జరిగిన ఆయన నామినేషన్ దాఖలు కార్యక్రమానికి ప్రజలు వరదలా పోటెత్తిన దృశ్యాలే నిదర్శనం అని అభివర్ణించారు. భరత్ విజన్ ఉన్న మనిషి అని,వాళ్ళ అభ్యర్థి నిలువునా పాయిజన్ ఉన్న వ్యక్తి అని ధ్వజమెత్తారు. సమావేశంలో వైఎస్ ఆర్ సీపీ సిటీ మాజీ అధ్యక్షుడు నందెపు శ్రీనివాస్,వాక చర్ల కృష్ణ, నీలం గణపతి,కురుమిల్లి శాంతి స్వరూప్,రొక్కం త్రినాథ్, కొమ్మోజు దుర్గారావు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమాన్ని చూసి మరోమారు ఆశీర్వదించండి- జక్కంపూడి

### - గాడాల మధురపూడి గ్రామంలో జోరుగా ప్రచారం



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డిని మించిన తనయుడుగా అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ప్రజారంజక పాలన పాలనందిస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలందరూ మరోమారు తప్పక ఆశీర్వదించాలని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా అన్నారు. మంగళవారం ఇంటింటా ప్రచారంలో భాగంగా కోరుకొండ మండలంలోని గాడాల నిడిగట్ల మధురపూడి తదితర గ్రామాల్లో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులతో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఒకప్పుడు వ్యవసాయం దండగ అనిచెప్పి, ఇప్పుడు అధికారం కోసం వ్యవసాయం లాభసాటిగా చేసి రైతులను విధాలుగా ఆదుకుంటామని కల్లబొల్లి కబుర్లు చెప్తున్నారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమంతో ప్రగతి పథంలో నడిపిస్తూ పార్టీలకు కులమతాలకు అతీతంగా సంక్షేమపథకాలు అందిస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. అదేవిధంగా రాజానగరం నియోజక వర్గంలో ప్రజలు మీ గ్రామాల్లో జరిగిన అభివృద్ధి, మీ కుటుంబానికి అందిస్తున్న సంక్షేమ ఫలాలను కొనసాగించాలంటే మరల వైసిపి ప్రభుత్వం రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా రాజానగరం మండలం పాత తుంగపాడు లో వైఎస్ఆర్సిపి యువజన విభాగం కోఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ సతీమణి జక్కంపూడి సుకీర్తి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ, ఆయా గ్రామాల్లో అభివృద్ధి, ఆయా కుటుంబాలకు అందిన సంక్షేమ పథకాలను వివరిస్తూ మరోసారి జగన్ ప్రభుత్వం ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేస్తా

### అయితా బత్తుల ఆనందరావు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
అమలాపురం గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో మంగవారం మండలంలో నడిపూడి, పాలగుమ్మి గ్రామాలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన ,టిడిపి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు. ప్రచారంలో అడుగడుగున జగన్ పాలన గురించి చెప్పుకొచ్చి డ్రైన్లు కరెంటు మంచినీరు సరిగా లేవని ప్రజలు ఆనందరావు దృష్టికి తీసుకువచ్చారు. మా పార్టీ తెలుగుదేశం రాగానే మీ అందరికీ కాలనీలలో డ్రెయిన్ లు,మంచినీరు కొరత రాకుండా అందుబాటులో తీసుకొస్తామని ఆనందరావు హామీ ఇచ్చారు, కొంతమంది మహిళలు ఇల్లు మధ్యలోనే నిలిచిపోయాయని, తమకు ఎటువంటి రుణాలు మంజూరు కాలేదని, దానివల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. దాంతో ఆనందరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే గృహ రుణాలు మంజూరుకు కృషి చేస్తానని అన్నారు. ఇప్పటి వరకూ రాజధాని లేని రాష్ట్రంగా నిలిచిపోయిందని, టిడిపి అధికారంలోకి రాగానే అమరావతిని రాజధాని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెచ్చేటి చంద్రమౌళి, పెచ్చెట్టి విజయలక్ష్మి, బొర్రా ఈశ్వరరావు, చెరుకురి సాయిరాం లింగోలు పండు. సుధా చిన్న . డాక్టర్ మానస అధికారి వెంకటలక్ష్మి, అధికారి బాబ్జి, కడియం సత్యనారాయణ, కుడుపూడి శీను, కుడుపూడి సూరిబాబు, గోసంగి శ్రీను, పెద్దిరెడ్డి రాము నల్లా వెంకటేశ్వరరావు, కుంపట్ల నాయుడు, అరిగెల మహేష్, నల్లా బ్రహ్మజీ, తిక్కా సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు టీడీపీ రెబల్ అభ్యర్థిగా పెంకే శ్రీనివాస్ బాబా నామినేషన్

### - తన అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చిన బాబా



**కాకినాడ రూరల్, వాశ్వం వాయిస్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ రెబల్ అభ్యర్థిగా కాకినాడ రూరల్ నియోజకవర్గంనకు పెంకే శ్రీనివాస్ బాబా తన నామినేషన్ దాఖలు చేయను న్నారు. ఈ విషయాన్ని బాబా మంగళవారం తన స్వగృహంలో విలేక రులకు తెలిపారు. బుధవారం ఉదయం పదిగంటల నుండి సర్పవరం రోడ్డులో ఉన్న శుభానికేతన్ స్కూల్ నుండి ర్యాలీగా బయలుదేరి కాకినాడ రూరల్ తహశీల్దార్ కార్యాలయంకు నందు చేరుకొని తమ నామినేషన్ దాఖలు చేస్తానని బాబా చెప్పారు. గత 15 ఏళ్ల కాలం నుంచి టీడీపీ తరఫున ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నా తనను అభ్యర్థిత్వం పరిగణించే అంశంలోకి తెలుగుదేశం తీసుకోకపోవడంతో తాను నిరాశకు లోనయ్యి రెబల్గా నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు తెలిపారు. తనను కాకినాడ రూరల్ నియోజకవర్గం ఓటర్ల ఆశీర్వదించాలని బాబా కోరారు. జనసేనాని పవన్ కళ్యాణ్ వల్ల కాకినాడ రూరల్ సీటు బీసీల నుండి చేజారిందని బాబా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ములసా నాగేశ్వరరావు, ములసా బాబురావు, అడపా వీరభద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అమలాపురం అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన అయితాబత్తుల సుభాషిని



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
కాంగ్రెస్ పార్టీ అమలాపురం అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన అయితాబత్తుల సుభా షిని. అమలాపురం పార్లమెంట్ అభ్యర్థి జంగా గౌతమ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్య కర్తలు అభిమానులు మధ్య గడియార స్తంభం వద్ద నుంచి భారీ ర్యాలీగా తీన్మార్తో బాణా సంచాలతో రెవెన్యూ డివిజనల్ కార్యాలయ వద్దకు చేరుకుని కాంగ్రెస్ పార్టీ అమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.

## సత్య ప్రభ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న అమలాపురం దేశం నాయకులు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
పత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి అభ్యర్థి వరుపుల సత్యప్రభరాజా నామినేషన్ సందర్భంగా పత్తిపాడు నియోజకవర్గం పరిశీలకులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ర్యాలీ లో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో అమలాపురం మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు దున్నాల దుర్గ, జంగా అబ్బయి వెంకన్న, పవన్, శ్రీను గంధం తదితరులు పాల్గొన్నారు.

## రాజానగరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ముంద్రు

### - అధికార ప్రతిపక్షా పార్టీలకు దీటుగా భారీ ర్యాలీ



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం నియోజకవర్గ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థిగా ముంద్రు వెంకట శ్రీనివాస్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. మంగళవారం కోరుకొండ మండలంలో స్వగ్రామం కోటికేశవరం నుండి అధికార,ప్రతిపక్ష పార్టీలకు దీటుగా భారీ ర్యాలీ నిర్వహించి, కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరుకొండ ప్రధాన రహదారి మీదగా భారీ ర్యాలీతో ప్రచారం చేసుకుంటూ రాజానగరం ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ వేయడానికి తరలి వెళ్లారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి చైత్ర వర్షినికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం పార్లమెంటరీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు, రాజమహేంద్రవరం అర్బన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బోడా వెంకట్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంకం గోపి, చిన్నబాబు, కర్రి లక్ష్మీ సరోజ గణేష్, ఐల శేషగిరి, గరగ శ్రీధర్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

## శిరోముండనం కేసులో జైలు శిక్ష వేయించుకున్న
# తోటకు అందరూ బుద్ధి చెప్పాలి

### మండపేట నియోజకవర్గం కూటమి అభ్యర్థి వేగుళ్ల జోగేశ్వరరావు..



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** శిరోముండనం కేసులో నేరస్థుడుగా నిర్ధారణ అయ్యి జైలు శిక్ష వేయించుకున్న త్రిమూర్తులకు అందరూ బుద్ధి చెప్పాలని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మండపేట నియోజకవర్గాన్ని రాజమహేంద్రవరం జిల్లాలో కలిపేందుకు మొట్టమొదటిగా కృషి చేస్తానని, ఈ విషయం ఇప్పటికే టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు చెప్పడం కూడా జరిగిందని శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. నామినేషన్ అనంతరం తన తొలి ఎన్నికల ప్రచారంలో భాగంగా "ప్రజాగళం" కార్యక్రమాన్ని సెంటిమెంట్ ప్రకారం నియోజకవర్గానికి ఈశాన్య ప్రాంతమైన వి.సావరం, వెదురుపాక, నదురుబాద, రాయవరం, లొల్ల గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మంగళహారతులు, పూల దండలతో అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ వెదురుపాక సావరం చిన్న గ్రామం అయినప్పటికీ ఇక్కడ అన్ని సామాజికవర్గాల వారు వివిధ కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు గాను 50 లక్షల రూపాయలతో సమతా సామాజిక భవనాన్ని నిర్మించేందుకు కృషి చేస్తే ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ పనులను రద్దు చేసిందన్నారు. ఈ గ్రామాల్లో ఎవ్వరికీ ఇంటి స్థలాలు ఇవ్వలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అర్హులైన ప్రతీ కుటుంబానికి ఇళ్ళ స్థలాలు అందించే బాధ్యత తనదని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలా పాత పథకాలు రద్దు చేయడం తాము చేయమని, ఇంటింటికీ రేషన్, పింఛన్ల పంపిణీ వంటివన్నీ యధావిధిగా కొనసాగుతాయని చెప్పారు. పింఛన్లు వెయ్యి రూపాయలు పెంచి 4000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక ఇంట్లో ఎంత మంది బిడ్డలు వుంటే అంతమందికి నెలకు 15 వేల రూపాయలు చొప్పున అందివ్వడం జరుగుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రతీ బిడ్డకు అని చెప్పి ఆ తరువాత దాన్ని ప్రతీ తల్లికి అని మాట మార్చారన్నారు. అది కూడా కోతలు విధించి మూడొంతులు మందికి ఎగనామం పెట్టారన్నారు. సంవత్సరానికి మూడు గ్యాస్ సిలెండర్ లు ఉచితంగా పొందాలంటే ప్రజలంతా కూటమి ప్రభుత్వానికి పట్టం గట్టాలన్నారు. శిరోముండనం కేసులో నేరస్థుడుగా నిర్ధారణ అయ్యి జైలు శిక్ష వేయించుకున్న త్రిమూర్తులకు అందరూ బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రత్తిపాడు ఎన్.డి.ఎ.
## ఎమ్మెల్యే అభ్యర్థిగా
# వరుపుల సత్యప్రభ నామినేషన్





**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ బీ**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఎన్.డి.ఏ. అభ్యర్థిగా వరుపుల సత్యప్రభ మంగళవారం నామినేషన్ దాఖలు చేసారు. ప్రత్తిపాడు మండల రెవెన్యూ తాహసిల్దార్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రత్తిపాడు నియోజకవర్గం ఎన్నికల ఆధికారి కార్యాలయంలో కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్, ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వరుపుల తమ్మయ్యబాబు సక్షంలో జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, నియోజకవర్గం ఎన్నికల అధికారి ఏ. శ్రీనివాసరావుకు సత్యప్రభ తన నామినేషన్ దరఖాస్తును సమర్పించారు. దీనికి ముందు ప్రత్తిపాడులోని తన స్వగృహం నుంచి ఉదయం 9 గంటలకు బయలుదేరి లంపకలోవ, ఉత్తరకంచి, ఒమ్మంగి, శరభవరం, గజ్జనపూడి, చింతలూరు, శాంతి ఆశ్రమం, వెంకటనగరం, కొత్తూరు, ఉద్దండ జగన్నాధపురం, నెల్లిపూడి, కత్తిపూడి, ధర్మవరం గ్రామాలు మీదుగా ప్రత్తిపాడు ఎన్నికల అధికారి కార్యాలయానికి సత్యప్రభ చేరుకున్నారు. అనంతరం తన ఎమ్మెల్యే అభ్యర్థిత్వ దరఖాస్తును సమర్పించారు. విపరీతమైన జన సందోహంతో పాట వివిధ వాహనాలు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో పెదశంకర్లపూడి నుంచి ప్రత్తిపాడు వరకూ ప్రజా రవాణా గంటల కొద్దీ ప్రజా రవాణా స్థంబించిపోయింది. అడుగడుగునా సత్యప్రభకు జనం నీరాజనం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పర్వత సురేష్, వెన్నా శివ, బద్ది రామారావు, ఉల్లి వీరభద్రరావు, కీర్తి సుభాష్, పైలా సాంబ శివరావు, ఇటంశెట్టి భాస్కరబాబు, బొదిరెడ్డి గోపి, జనసేన టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వీరందరికీ సామాజిక మాధ్యమాల వేదికగా వరుపుల సత్యప్రభ కృతజ్ఞతలు తెలిపారు

# ఆదిరెడ్డి ఆధ్వర్యంలో భారీ రోడ్ షో



### ముఖ్య అతిథిగా హాజరైన వంగవీటి రాధా

**రాజమహేంద్రవరం సిటీ : విశ్వం వాయిస్ న్యూస్**

ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ %-% జనసేన %-% బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ గారు మంగళవారం సాయంత్రం సాయికృష్ణ థియేటర్ సమీపంలోని ట్రైనింగ్ కళాశాల దగ్గర నుంచి భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వంగవీటి రాధా గారు ముఖ్య అతిథిగా హాజరు కాగా కూటమి రాజమండ్రి పార్లమెంట్ అభ్యర్థిని దగ్గుబాటి పురంధేశ్వరి గారు అతిథిగా హాజరయ్యారు. ముందుగా స్వర్గీయ వంగవీటి రంగా గారి చిత్రపటానికి నేతలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కాగా ట్రైనింగ్ కళాశాల దగ్గర నుంచి సుమారు 2000 బైకులు, 100 కార్లతో ప్రారంభమైన ర్యాలీ డీలక్స్ సెంటర్, మెయిన్ రోడ్డు, టౌన్ హాలు రోడ్డు, రౌతు తాతాలు కల్యాణ మండపం రోడ్డు, కొత్తపేట, బైపాస్ రోడ్డు, స్వామి %-% అశోక థియేటర్ రోడ్డు, ఆజాద్ చౌక్, దేవీచౌక్, కంబాల చెరువు వద్ద ఉన్న చిరంజీవి బస్టాండ్ వరకూ ఈ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ జనసేన పార్టీ రాజమండ్రి ఇన్‌ఛార్జ్ అత్తి సత్యనారాయణ, టీడీపీ రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, జనసేన నగర అధ్యక్షులు వై శ్రీను, నగర టీడీపీ అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు, టిఎన్‌టియూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు, టిఎన్‌టియూసీ నగర అధ్యక్షులు నల్లం శ్రీను, రాజమండ్రి పార్లమెంట్ మహిళ కమిటీ అధ్యక్షురాలు మాతే విజయలక్ష్మి, బీజేపీ నగర ఇన్‌ఛార్జ్ యెనుముల రంగబాబు, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి కొయ్యల రమణ, రాజమండ్రి పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు అగురు ధనరాజు, రుంకాని విజయ్, ముద్రగడ జయరామ్, అర్లపల్లి బబ్లు, సలాది ఆనంద్, కర్రి కాశి, నందు, కేబుల్ మురళి, కేబుల్ రవి అధిక సంఖ్యలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కంఠతకు తెర బిజెపిలో చేరిన నల్లమిల్లి

### బిబిఅనపర్తి నియోజకవర్గం బీజేపీ బి ఫామ్ ను అందచేసిన బీజేపీ సీనియర్ నేతలు పురందేశ్వరి,అరుణ్ సింగ్




**బిక్కవోలు విశ్వం వాయిస్ న్యూస్**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం లో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న సస్పెన్స్ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బిజెపిలో చేరడంతో తెరపడింది ముందుగా అనపర్తి నియోజకవర్గం టిడిపి టికెట్ నల్లమిల్లికి ఇచ్చి ఆ తర్వాత పొత్తుల్లో భాగంగా ఆ సీటు బిజెపికి వెళ్లడంతో ఆవేదన చెందిన రామకృష్ణారెడ్డి న్యాయం కోసం నల్లమిల్లి అంటూ ప్రజల్లోకి వెళ్లి ప్రజా మద్దతుతో అధిష్టానం పై ఒత్తిడి తీసుకొచ్చారు తర్వాత జరిగిన పరిణామాల్లో అనపర్తి సీటు మనదే అని నల్లమిల్లి కేడర్ మొత్తానికి చెప్పారు దానితో తిరిగి ప్రచారంలోకి దిగారు కానీ ఆ సీటు బిజెపి కమలం గుర్తు మీదే పోటీ చెయ్యాలని ఢిల్లీ పెద్దలు నిశ్చయించారు ఈ క్రమంలో నల్లమిల్లిని పార్టీ మారి బిజెపి తరపున పోటీ చేయాలని టిడిపి పెద్దలు చెప్పారు కానీ నల్లమిల్లి ససేమేరా పార్టీ మారేది లేదని తేల్చి చెప్పడంతో నేరుగా చంద్రబాబు రంగంలో దిగి నల్లమిల్లి ఒప్పించినట్టు తెలుస్తుంది తర్వాత రామకృష్ణారెడ్డి కూడా తన అనుచరులతో సమావేశం ఏర్పాటు చేసుకుని వాళ్ల సలహాలు సూచన మేరకు కార్యకర్తలను కాపాడుకోవడం కోసం పార్టీ మారడానికి అంగీకరించడం తదుపరి బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆహ్వానం మేరకు బిజెపి పార్టీ పెద్దలతో చర్చించిన తర్వాత సిద్దార్ధనాథ్ సింగ్, పురందేశ్వరి,అరుణ్ సింగ్ సమక్షంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి చేరడం చేరిన మరుక్షణమే అనపర్తి నియోజకవర్గం బిజెపి బీఫామ్ అందజేయడం కూటమి అభ్యర్థిగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రకటించడం జరిగింది





# పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పవన్ కళ్యాణ్

### దుర్గాడ టు పిఠాపురం హెూరెత్తిన జ్యోతుల బైక్ ర్యాలీ

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ, తెలుగు దేశం పార్టీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా జనసేన పార్టీ అధ్యక్షుడు, తెలుగు చలన చిత్ర రంగ నటుడు, పవర్ స్టార్ కొణిదెల పవన్ కళ్యాణ్ మంగళవారం తన నామినేషన్ని దాఖలు చేసారు. పిఠాపురం నియోవర్గం ఎన్నికల అధికారి కార్యాలయంలో జిల్లా సబ్ కలెక్టర్, పిఠాపురం ఃఎన్నికల అధికారి రామచంద్రారెడ్డికి మధ్యాహ్నం 1.30 - 2 గంటల సమయంలో పవన్ తన దరఖాస్తును సమర్పించారు. ఈ సందర్భంగా స్థానిక నియోజకవర్గం నుంచే కాకుండా స్థానికేతర నియోజకవర్గాల నుంచి పవన్ అభిమానులు, పార్టీ శ్రేణులు అంతా పవన్ వెంట వేలాదిగా తరలి వచ్చారు. పవన్ కళ్యాణ్ నామినేషన్ సందర్భంగా పూర్వపు తూర్పు గోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు నేతృత్వంలో భారీ ర్యాలీని నిర్వహించారు. జ్యోతుల శ్రీనివాసు సొంతూరు దుర్గాడలో సుప్రసిద్ధ ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీల జండాలను ఊపి దుర్గాడ, విజయనగరం గ్రామాల మీదుగా తరలి వెళ్ళే బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2019 నుంచి ఇప్పటి వరకు జరిగిన జగన్ రాక్షస పాలన త్వరలోనే అంతం అయిపోతుందని, అదేవిధంగా పిఠాపురం శాసనసభ నియోజకవర్గ చరిత్రలో కొణిదెల పవన్ కళ్యాణ్ లక్ష ఓట్ల పై చిలుకు ఆధిక్యతను సాధిస్తారు అన్నారు. ఆ విధంగా గెలిపించు కోవడానికి నియోజకవర్గం ప్రజలు అందరూ సంసిద్ధంగా ఉన్నారని జ్యోతుల శ్రీనివాస్ తెలిపారు. అనంతరం జ్యోతుల శ్రీనివాసు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులతో కలిసి పిఠాపురం అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి బైక్ ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో దుర్గాడ జిల్లా పరిషత్ హై స్కూల్ చైర్మన్ కందా శ్రీనివాస్, జనసేన మండల ప్రచార కమిటి సభ్యులు ఇంటి వీరబాబు, సీనియర్ నాయకులు దేశిలింక బాస్కరరావు, పెనుగొండ సోమేష్, గొల్లపల్లి శివబాబు, శాఖ సురేష్, వట్టూరి శ్రీను, దడాల రాజబాబు, జీలకర్ర కాపు, దేశినీడి సత్యనారాయణ, మేడిబోయిన సత్యనారాయణ, వెలుగుల లచ్చుబాబు, మొగిలి శ్రీను, రావుల వీరభద్రరావు, జ్యోతుల సీతారాంబాబు, సఖినాల రాంబాబు, గొల్లపల్లి గంగ ఈశ్వరుడు, చేశెట్టి భద్రం, సాధనల చంటిరాము, కాపారపు వెంకటరమణ, కొప్పల చక్రదర్, గొల్లపల్లి శ్రీను టజాషువాఊ, పోలం త్రిమూర్తులు, జ్యోతుల గోపి, పెనుగొండ సబ్ వెంకటేశ్వరరావు, యండపల్లి నరేష్, జ్యోతుల వాసు, కొలా నారాయణరావు, జీలకర్ర భాను, మంతెన గణేష్, నేమాల కన్నయ్య, ఆకుల వెంకటస్వామి, కొలా నాని, జ్యోతుల వీరబాబు, ములగపాటి ప్రకాష్, శివకొటి వెంకటరమణ, విప్పర్తి శ్రీను, పెదపాటి అప్పలస్వామి, గొల్లు సునీల్ కుమార్, విజయనగరం నాయకులు పెదపాటి అచ్చారావు తదితరులు పాల్గొన్నారు.







## కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే ఇబ్బందులను తీరడమే కాకుండా యువతకు ఉద్యోగ అవకాశాలు

**గ్రామ సచివాలయ వాలంటీర్ తెలుగుదేశం పార్టీలో చేరిక**



**కొత్తపేట ఏప్రియల్ 23.విశ్వం వాయిస్ న్యూస్**

కొత్తపేట మండలం వడపాలెం అరుంధతిపేటకు చెందిన సచివాలయ గ్రామ వాలంటీర్ వీధి రాజా వాలంటీర్గా రాజీనామా చేసి తన తండ్రితోపాటు తెలుగుదేశం పార్టీలో చేరారు.వీరికి కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన,భాజపా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పన్నుల భారం,ధరల పెరుగుదలతో పేదలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే ఇబ్బందులను తీరడమే కాకుండా యువతకు ఉద్యోగాలు రావాలంటే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని అలాగే కొత్తపేటలో సత్యానందరావు కూడా విజయం సాధించాలనే పార్టీలో చేరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బండారు బులితాత,త్సామ బాబు, బండారు వీరబాబు,పప్పుల కొత్తయ్య,పప్పుల బుజ్జి, బండారు రాజేష్,వీధి సత్తిబ్బాబు తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలీ శ్రీ జగన్మోహినీ కేశవ గోపాల స్వామి వారి దేవస్థానం నందు దివ్య కళ్యాణ మహోత్సవములు



**కొత్తపేట ఆత్రేయపురం ఏప్రియల్ 23. విశ్వం వాయిస్ న్యూస్**

ర్యాలీ శ్రీ జగన్మోహినీ కేశవ %ఊ% గోపాల స్వామి వారి దేవస్థానం నందు దివ్య కళ్యాణ మహోత్సవముల సందర్భంగా నిత్య ఉపాసన, బలిహరణ, పూర్ణాహుతి అనంతరం శ్రీ స్వామి వారి చక్ర స్నానం జరుపబడినది. భక్తులు, దాతలు, గ్రామస్తులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని, తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీ స్వామీ వారి ఆశీస్సులు పొందియున్నారు అని కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

## పది ఫలితాల్లో 'శ్రద్ధా స్మార్ట్ స్కూల్' ప్రభంజనం..

**-583 మార్కులతో టాప్ ర్యాంక్ సాధించిన లాస్యశ్రీ సాయి**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**

రాజమహేంద్రవరం స్థానిక ప్రకాశంనగర్లో గత 19 సంవత్సరాలుగా పేద, మధ్య తరగతి విద్యార్థిని, విద్యార్థులకు అందుబాటు లో ఉంటూ..అంకిత భావంతో విద్యను అందిస్తున్న శ్రద్ధా స్మార్ట్ స్కూల్ విద్యార్థులు నేడు విడుదల్కైన పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో దుమ్ము దులిపారు.గత ఏడాది కంటే ఈ ఏడాది అత్యధిక మార్కుల శాతాన్ని పెంచుకోవడమే కాకుండా టాప్ స్థాయిలో విద్యార్థులు రాణించారు. దీనికి సంబంధించిన వివరాలను పాఠశాల కరస్పాండెంట్ బి.అంజనీకుమార్, ప్రిన్సిపాల్ బి.లావణ్య వివరించారు. ఇటీవలనే 19 వార్షికోత్సవం జరుపుకున్నామని, తాము ముందుగానే ఊహించినట్టుగా పదో తరగతిలో చాలా మంచి ఫలితాలు వచ్చాయని హర్షం వ్యక్తం చేసారు. 583 మార్కులతో సిహెచ్ లాస్య శ్రీ సాయి మొదటి స్థానంలో నిలవగా 574 మార్కులతో వై.సంధ్యారాణి రెండో స్థానంలోనూ, 569 మార్కులతో ఎ.నిహారిక తృతీయ స్థానంలోనూ నిలిచారన్నారు. బాలుర విభాగంలో ఎం.రామ్ నరేన్ 564 మార్కులు సాధించాడన్నారు. తల్లితండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల కృషితోనే ఇంతటి మెరుగైన ఫలితాలు సాధించామని వెల్లడిరచారు. భవిష్యత్తు రోజుల్లో కూడా తమకు ఇదే విధమైన సహకారం అందించాలని వారు కోరారు.

## టిడిపి పట్టణ అధ్యక్షుడిగా మూది నారాయణ స్వామి



**ఏలేశ్వరం ఏప్రిల్ 23 విశ్వం వాయిస్ న్యూస్...**

ఏలేశ్వరం: ఏలేశ్వరం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా మూది నారాయణ స్వామిని నిమిస్తున్నట్లు తెలుగుదేశం జిల్లా కార్యాలయం నుండి మంగళవారం ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. నగర పంచాయతీ పరిధిలోని 14 వ వార్డు కౌన్సిలర్ గా ఉన్న ఆయనను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జంజారపు అచ్చం నాయుడు ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ మూది నారాయణస్వామిని పట్టణ అధ్యక్షులు గా నియమిస్తున్నట్లు ప్రకటనలో తెలిపారు.

# టెన్త్ ఫలితాలలో జిల్లా అండ్ సిటీలో భాష్యం విద్యాసంస్థలు ప్రధమ స్థానాన్ని కైవసం

**- విద్యార్థినీ విద్యార్థులకు యాజమాన్యం అభినందనలు**

**- హార్డ్ వర్క్, ఉత్తమ బోధన, తల్లిదండ్రుల ప్రోత్సాహం కారణం:విద్యార్థులు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**

టెన్త్ ఫలితాలలో తూర్పు గోదావరి జిల్లాస్థాయిలో అలాగే రాజమండ్రి సిటీ స్థాయిలో భాష్యం విద్యాసంస్థలు ప్రధమ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. 595 నుంచి 470 మార్కులకు పైగా సాధించిన విద్యార్థుల్లో 130మందికి పైనే ఉన్నారు. ఈ ఆనందకర సమయంలో సోమవారం సాయంత్రం దానవాయిపేటలోని భాష్యం విద్యాసంస్థ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో విద్యార్థులను యజమాన్యం తరపున భాష్యం ఈస్ట్ 2 జోనల్ ఇంచార్జి జివిఎన్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్స్ అభినందించారు. ఈసందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ 595మార్కులతో కె లక్ష్మీ హంసిని ,ఎస్ ఆశ్రిత జిల్లాలో ప్రధమ స్థానం సాధించారని చెప్పారు. 594మార్కులతో ఎన్ లలితా నాగసాయి సిరి సిటీ ఫస్ట్ గా నిలిచిందన్నారు. 11మంది విద్యార్థులు 590కి పైగా మార్కులు సాధించగా, 43మంది విద్యార్థులు 580కి పైగా మార్కులు సాధించారని , 77మంది విద్యార్థులు 570కి పైగా మార్కులు సాధించారని వివరించారు.లెక్కల్లో 53మంది విద్యార్థులు నూటికి నూరు మార్కులు సాధించగా,50మంది విద్యార్థులు 99మంది మార్కుల చొప్పున తెచ్చుకున్నారని, 336మంది విద్యార్థులు 90కి పైగా మార్కులు సాధించారని సత్యనారాయణ తెలిపారు. ఇక సైన్స్ లో 22మంది విద్యార్థులు నూటికి నూరు మార్కు లు కైవసం చేసుకోగా, 33మంది విద్యార్థులు 99మార్కుల చొప్పున, 272మంది విద్యార్థులు 90మార్కులకు పైగా సాధించారని ఆయన వివరించారు. విద్యార్థులను తమ సంస్థలో చేర్చిన తల్లిదండ్రుల నమ్మకాన్ని, ఆకాంక్షను నెరవేర్చిన విధంగా ఫలితాలు వచ్చాయని, ఇది నిజంగా గర్వంగా ఉందని ఆయన పేర్కొంటూ, ఇంతటి విజయాలను నమోదుచేసిన విద్యార్థులను , తల్లిదండ్రులను, శ్రేయోభిలాషులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, డైరెక్టర్ శ్రీ భాష్యం హనుమంతరావు కూడా ప్రత్యేక అభినందనలు తెలిపారని ఆయన చెప్పారు. నగరంలో 24ఏళ్లకు పైగా విలువలతో కూడిన విద్యను అందిస్తున్న భాష్యం విద్యాసంస్థల విద్యార్థులు ఏటా మంచి ఫలితాలు సాధిస్తూనే ఉన్నారని, ఈసారి మరిన్ని మెరుగైన ఫలితాలు సాధించారని ఆయన ఆనందం వ్యక్తంచేశారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసేవిధంగా ఇక్కడ విద్యాబోధన చేస్తున్నామని, ఫలితంగా జీవితంలో మంచి స్థానాల్లో ఇక్కడ చదివిన విద్యార్థులు డాక్టర్లుగా, లాయర్లుగా, జడ్జీలుగా, అలాగే వివిధ రంగాల్లో మంచి పొజిషన్ లో ఉన్నారని ఆయన తెలిపారు. 595మార్కులు సాధించిన లక్ష్మీ హంసిని, ఆశ్రిత మాట్లాడుతూ భాష్యం యాజమాన్యం ప్రణాళికా బద్ధమైన విద్య, ఉపాధ్యాయుల ఉత్తమ బోధన, హార్డ్ వర్క్, తల్లిదండ్రుల ప్రోత్సాహం కారణంగా అత్యుత్తమ మార్కులతో జిల్లా స్థాయిలో ప్రధమ స్థానంలో నిలిచామని అన్నారు.

## ప్రియదర్శిని బాలవిహార్ కు ప్రవల్లిక పేరు మీద స్కూల్ పదివేల రూపాయల విరాళం : విజయోత్సవంలో సంస్కారం మెరుపు






**కొత్తపేట ఏప్రియల్ 23. విశ్వం వాయిస్ న్యూస్**

వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించి ఉన్నత శ్రేణి లో కృతార్థులు కావడం ఈరోజుల్లో మంచి పిల్లల,వారి తల్లిదండ్రుల లక్ష్యం. కానీ అంతకు మించి ఆలోచించేవారు కూడా ఉంటారని నిరూపించిన ఉదంతమిది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలోని ప్రియదర్శినీ బాలవిహార్ లో కుకునూరి జానకీ సత్య ప్రవల్లిక పదోతరగతి చదువుతోంది. సోమవారం ప్రకటించిన పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో ఆమె 572 మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. ప్రియదర్శిని నుంచి పదో తరగతిలో ఉత్తీర్ణులైన 20మందిలో ప్రవల్లికదే ప్రథమ స్థానం. ఈ విజయానికి ఆమె తల్లిదండ్రులు గణపతి పట్టాభిరామయ్య, మాణిక్యాంబలు ఎంతగానో సంతోషించారు. ఏ తల్లిదండ్రులైనా ఇలాగే సంతోషిస్తారు. తమ ఆనందాన్ని వ్యక్తం చేయడానికి మిత్రులకు, శ్రేయోభిలాషులకు మిఠాయిలు పంచుతారు. ఇష్టదైవాన్ని ఆరాధిస్తారు. కానీ పట్టాభిరామయ్య,మాణిక్యాంబ ఇంకాస్త ముందుకెళ్ళి ఆలోచించారు.తమ అమ్మాయిని ఇంత ఉన్నతంగా తీర్చిదిద్దిన ప్రియదర్శిని బాలవిహార్ కు ఏదైనా చేయాలనుకున్నారు. ప్రవల్లిక పేరు మీద స్కూల్ కి ఏదైనా సమకూర్చాలని అభ్యర్థిస్తూ పదివేల రూపాయల విరాళం ఇచ్చారు.తమ కుమార్తె మాదిరే భవిష్యత్తులో అందరి బిడ్డలూ బాగా చదువుకోవడానికి తోడ్పడే ఏ సదుపాయమైనా అందుబాటులోకి రావాలని వారు కోరుకున్నారు.తక్కువ ఫీజులతో క్రమశిక్షణతో కూడిన విశిష్ట బోధనను తమ అమ్మాయికి అందించినందుకు కృతజ్ఞతా భావంతో తామీవిధంగా స్పందించామనీ నిజానికి స్కూలు రుణం తీర్చుకోగలిగేది కాదని వారన్నారు. చదువుకుని వృద్ధిలోకి వచ్చి,ఉన్నత స్థాయికి ఎదిగి బాల్యంలో తమను తీర్చిదిద్దిన పాఠశాల పట్ల కృతజ్ఞతా భావంతో విరాళాలివ్వడం అక్కడక్కడ కనబడుతోంది. కానీ తల్లిదండ్రులే చొరవ తీసుకుని తమ కుమార్తె విజయ దరహాసాన్ని అందరిలోనూ చూడాలనుకోవడం,అందుకోసం విరాళమివ్వడం అపురూపమనే చెప్పాలి. ఇలాంటి విశాల దృక్పథం పిల్లల్లో ఉత్సాహాన్ని నింపటంతోపాటు వారిలో అత్యుత్తమ సంస్కారానికి అంకురార్పణ చేస్తుందని, సమాజ ఉన్నతికి దోహదపడుతుందని స్కూలు కరస్పాండెంట్ అద్దంకి బుద్ధచంద్రదేవ్ అన్నారు. సాధారణ ఫీజులనే వసూలు చేయలేక పోతున్న ప్రస్తుత సమయంలో ఒక పేరెంట్ నుండి ఇలాంటి స్పందన రావడం తనను ఆశ్చర్యానికి, ఆనందానికి గురిచేసిందని ఆయన తెలియజేశారు.

## తెలుగు కధకు జీవనదీ సారం శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి కధలు..



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**

తెలుగు జీవనది గోదావరి అయితే తెలుగు కధకు జీవనదీ సారం శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి కధలనీ సాధ్వీ ఫౌండేషన్ అధ్యక్షురాలు ద్రోణంరాజు కాత్యాయనీ అన్నారు. ఆంధ్రకేసరి యువజన సమితి ఆధ్వర్యంలో మంగళవారం నాడు శ్రీపాద 133వ జయంతి జరిగింది. సమితి అధ్యక్షులు దేశ రెడ్డి బలరామనాయుడు అధ్యక్షతన కోటిపల్లి బస్టాండ్ దగ్గర గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నిండైన ఆ సాహితీ మూర్తికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాత్యాయని మాట్లాడుతూ స్త్రీ జనోర్ధణకు శ్రీపాద రచనలు దోహదం చేస్తాయి అన్నారు. అన్నంతో పని జరిగింది రచనలో ఓ బాల వితంతువు గురించి, కీలెరిగిన వాత రచనలో ఓ విధవ ఆడపడుచు సంభాషణలు,గూడు మారిన కొత్తదనం లో కొత్త గా కాపురానికి వెళ్ళిన తల్లిదండ్రులు మనస్తత్వం ఇలా..వడ్ల గింజలు, గులాబీ అత్తరు కథలో ఎన్నో విలక్షణ రచనా వ్యాసంగం సాగించారన్నారు.శ్రీపాద రచనల్లో సారాన్ని చిన్న పుస్తక రూపంలో సాధ్వి ఫౌండేషన్ తీసుకు వస్తుందిని సమితి కార్యదర్శి మాదిరాజు శ్రీనివాస్ ప్రకటించారు. సమితి సభ్యులు తొక్కుల రమేష్, గునిపూడి గౌతమ్, చెరుకూరి నాగసాయి తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ విద్యాశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

పేదింటి విద్యా కుసుమాలు ఉత్తమ ప్రతిభా పాటవాలను కనబరిచి ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ కార్పొరేట్ కు దీటుగా మార్కులు సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పదో తరగతి పరీక్షలలో అత్యధిక మా ర్కులు సాధించిన ఏడుగురు విద్యార్థులన స్థానిక కలెక్టరేట్ లోని ఆయన చాంబర్ నందు ఘనంగా పిల్లలు, తల్లిదండ్రులు ఉపాధ్యా యులతో ఘనంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువులకు 10వ తరగతి తొలిమెట్టని ఇప్పటినుండి ఉన్నత చదువులపై దృష్టి పెట్టి ఎంచుకున్న లక్ష్యాలను చేరుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించి ఇటు జిల్లాకు అటు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకుని రావా లని ఆయన విద్యార్థులను ఆశీర్వ దించారు. విద్యా వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణలు మార్పులు మూలంగా మంచి ఫలితాలు విద్యార్థినీ విద్యార్థులు పొంది ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడం వేస్తున్నారన్నారు కార్పొరేట్ దీటుగా మార్కులు సాధించి చాటి చెప్పారన్నారు అల్లవరం మండలం ఓడలరేవు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన పినుపోటు ఎస్సీత,(595 మార్కులు) కొత్తపేట మండలం చప్పిడి వారి పాలెం ఉన్నత పాఠశాలకు చెందిన నూకాపేయ్ నవనీత్(593), ఉప్పల గుత్తం మండలం గొల్లవిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆకుల బిందు శరణ్య,(592) మండపేట మండలం ఏడిద జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన మల్లేశ్వరపు శిరీష (591), మామిడి కుదురు మండలం మొగలికుదురు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన బొంతు హర్షిత (590), మల్కిపురం మండలం కేసనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల కు చెందిన అడబాల సూర్య నాగదేవి కీర్తన (590), మామిడి కుదురు మండలం పెదపట్నం లంక జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన గిడుగు శ్రీరామ దుర్గ (590) మార్కులు అమలాపు రం స్కూలుకు చెందిన ఎం మౌర్య (561) సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం కమల కుమారి, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ విభాగం డివిజనల్ ఇంజనీర్ సుబ్బరాజు వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పార్వతీ సమేత మందేశ్వర స్వామి వారి దేవస్థానం లో లలిత పారాయణం, కుంకుమ పూజలు, దీపాలంకరణ



**కొత్తపేట ఏప్రియల్ 23. విశ్వం వాయిస్ న్యూస్**

మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ పార్వతీ సమేత మందేశ్వర స్వామి వారి దేవస్థానం,పౌర్ణమి సందర్భంగా శ్రీ పార్వతీ అమ్మవారి సన్నిధిలో మందపల్లి, ఏనుగుమహా గ్రామస్తులచే సాయంత్రం లలిత పారాయణం,కుంకుమ పూజలు,తదుపరి దీపాలంకరణ జరిగినది.అని ఆలయ కార్య నిర్వహణ అధికారిని తెలియజేశారు.

## ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవము ముఖ్య అతిథిగా లండన్ డాక్టర్ మోహిత్ కృష్ణ



**కొత్తపేట ఆత్రేయపురం ఏప్రియల్ 23**


మెర్లపాలెం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం మెర్లపాలెం నెంబర్ వన్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ ముఖ్య అతిథిగా లండన్ డాక్టర్ మోహిత్ కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని గొప్ప వాళ్లంతా ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన వారేనని, ఇష్టపడి చదివినప్పుడు మాత్రమే ఉన్నత లక్ష్యాలు సాధించగలమని అన్నారు.ఈ సందర్భంగా ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా డాక్టర్ మోహిత్ కృష్ణ తెలుగు, ఇంగ్లీష్, హిందీ కాపీ పుస్తకాలతో పాటు దేశ నాయకుల చరిత్ర పుస్తకాలను విద్యార్థులకు బహుకరించారు.అనంతరం చిన్నారులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.పిల్లలే వ్యాఖ్యాతలుగా వ్యవహరించడం విశేషం. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చింతా శ్యామ్ కుమార్, సి. అర్. పి. జాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రతిభ కనబరిచిన గుబ్బల వర్షిని



**కొత్తపేట ఏప్రియల్ 23. విశ్వం వాయిస్ న్యూస్ :** పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రతిభ కనబరిచిన గుబ్బల వర్షిని %ఊ% వర్ధిని లను రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు వారి సతీమణి కమలారాణి లు అభినందించారు.కొత్తపేట గ్రామానికి చెందిన టిడిపి నాయకులు గుబ్బల మూర్తి కుమార్తెలు వర్షిని వర్ధిని లు పదవ తరగతి ఫలితాలలో అత్యధిక మార్కులతో మంచి ర్యాంకు సాధించారు. వర్ధిని 590 మార్కులతో ప్రైవేట్ పాఠశాలలో నియోజకవర్గ స్థాయిలో మొదటి స్థానం లో నిలిచారు. కవల పిల్లలుగా జన్మించిన వర్షిని %ఊ% వర్ధిని లు భాష్యం స్కూల్ లో చదువుకున్నారు. వీరు మంచి మార్కులు సాధించడం పట్ల భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తో పాటు పలువురి ప్రశంసలు అందుకున్నారు.టిడిపి జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి,కొత్తపేట నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బండారు శీను, మండల పార్టీ అధ్యక్షులు కంఠంశెట్టి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి ధర్నాల రామకృష్ణ, మాజీ ఏఎంసీ చైర్మన్ బండారు సత్తిబాబు,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి, మాజీ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ రెడ్డి తాతాజీ, మాజీ జెడ్పిటిసి రెడ్డి రామకృష్ణ, బండారు సందీప్ తదితరులు అభినందించారు.

## మే 4న ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ఎన్నికలు



**ఏలేశ్వరం.ప్రత్తిపాడు .ఏప్రిల్ 23. విశ్వం వాయిస్ న్యూస్...**

ఏలేశ్వరం: ప్రత్తిపాడు కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు మే 4న నిర్వహించినట్లు ఎన్నికల అధికారి మాదాల మంజూష తెలిపారు. ఈ మేరకు ఆమె విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ప్రత్తిపాడు కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న 74 మంది ఓటు హక్కు కలిగి ఉన్నారన్నారు. నామినేషన్ల ప్రక్రియ 23 24 25 తేదీల్లో జరగనుండగా, స్క్రూట్ ని 26వ తేదీ ఉదయం అదే రోజు సాయంత్రం నామినేషన్లు ఉపసంహరణ ఉంటుందన్నారు. మే 4న ఉదయం 10 గంటలనుండి నాలుగు గంటల వరకు ఎన్నికలు జరిపి అనంతరం లెక్కింపు జరుపుతామన్నారు. ఏపీ బార్ కౌన్సిల్ ఆదేశాల ప్రకారం ప్రెసిడెంట్ అభ్యర్థికి 15 సంవత్సరాలు, వైస్ ప్రెసిడెంట్, సెక్రెటరీ అభ్యర్థులకు 10 సంవత్సరాలు, జాయింట్ సెక్రెటరీ 8 సంవత్సరాలు, ట్రెజరర్, కల్చరల్ సెక్రటరీలకు 6 సంవత్సరాలు, ఈసీ మెంబర్ కు 2 సంవత్సరాలు సీనియార్టీ ఉండాలన్నారు.

## టెన్త్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన నారాయణ విద్య సంస్థ విద్యార్థులు



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**
రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన 2022-24 విద్యా సంవత్సరమునకు 'విడుదలైన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన నారాయణ విద్యా సంస్థ ఆడితోట బ్రాంచ్ విధ్యార్థులను ఏజిఏం శ్రీనివాస్,జోనల్ కోఆర్డినేటర్ గోపీ నాయుడు మరియు ప్రిన్సిపాల్ శ్రీమతి సునీతా సాగర్ మాట్లాడుతూ 588 మార్కులతో శివరామ ఆదిత్య పవన్ కుమార్, 584 మార్కులతో ప్రహాస్ బోయక్, 579 మార్కులతో చరణ్ నాగసాయి మొదటి మూడు స్థానాలలో నిలిచారని, 42 మంది పరీక్ష వ్రాయగా ప్రథమశ్రేణిలో 37 మంది, నలుగురు ద్వితీయ శ్రేణిలో, 22 మంది 500 పైగా మార్కులు సాధించారని తెలిపారు. ఈ విజయం పట్ల పాఠశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం కరతాళ ధ్వనులతో హర్షం వ్యక్తం చేశారు. ఇంతటి ఘన విజయం సాధించినందుకు గాను డీన్ మధుబాబు,పదవ తరగతి ఇంచార్జ్ రాంనారాయణ మరియు ఉపాధ్యాయులను తల్లిదండ్రులు అభినందించారు.

## ఆ కామాంధుడు.. మాకొద్దు..!సైన్స్ టీచర్‌ను తొలగించాలని విద్యార్థుల ధర్నా


**పాఠశాల ఆవరణలో ధర్నా చేస్తున్న విద్యార్థులు, గ్రామస్తులు**



**విశ్వం వాయిస్ దినపత్రిక:**
ఆ కామాంధుడు.. మాకొద్దు..!సైన్స్ టీచర్‌ను తొలగించాలని విద్యార్థుల ధర్నాపాఠశాల ఆవరణలో ధర్నా చేస్తున్న విద్యార్థులు, గ్రామస్తులుప్రజాశక్తి- సత్యవేడు : తిరుపతి జిల్లా సత్యవేడు మండలం మదనంబేడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ లైంగిక వేధింపులకు పాల్పడుతున్న కామాంధుడు ఫిజికల్ సైన్స్ టీచర్ మాకొద్దంటూ మంగళవారం స్కూల్ ప్రాంగణంలో విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా స్కూల్ కమిటీ మాజీచైర్మన్ సురేష్, ఆనందయ్య మాట్లాడుతూ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ టీచర్‌గా శ్యాముల్ జాన్ పనిచేస్తున్నారని, ఇక్కడ టీచరుగా బాధ్యతలు స్వీకరించిన తొలిరోజు నుంచి బాలికల పట్ల శ్యాముల్ జాన్ అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయని తెలిపారు. 2019లో బాలికల పట్ల శ్యాముల్‌జాన్ ప్రవర్తనపై సంబంధిత ప్రధానోపాధ్యాయులకు గ్రామయువకులు కొందరు మౌఖికంగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీనిపై అప్పట్లోనే టీచర్ల సమావేశం నిర్వహించి హెచ్‌ఎం సంబంధిత టీచర్‌కు హెచ్చరికలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇంత జరిగినా సదరు టీచర్ ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. ఈ క్రమంలో ప్రస్తుత విద్యాసంవత్సరం హాస్టల్‌లో ఉంటున్న ఓ విద్యార్థి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి లైంగిక వేధింపులకు పాల్పడినట్టు బయటపడడంతో సంబంధిత హాస్టల్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చినబాబుకు ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి దష్టి తీసుకెళ్లడంతో గత ఏడాది సెప్టెంబర్‌లో

## మత రాజకీయాలు చేస్తోన్న బిజెపి

### - పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల



**విశ్వం వాయిస్ దినపత్రిక:**
మతాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయాలని బిజెపి చూస్తోందని పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల విమర్శించారు. ఎపి న్యాయ యాత్రలో భాగంగా బాపట్ల జిల్లా కర్లపాలెంలో జరిగిన బహిరంగ సభలో ఆమె ప్రసంగించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మైనార్టీల మంగళ సూత్రాలు తెగిపోతాయని ఇటీవల రాజస్థాన్‌లో ప్రధాని వ్యాఖ్యలు చేశారని, మోడీ ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో గోద్రాలో ఎన్ని మంగళసూత్రాలు తెగిపోయాయో చెప్పాలని ప్రశ్నించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఏమైందని నిలదీశారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, నల్ల ధనాన్ని వెలికి తీసి పేదల ప్రతి ఒక్కరి ఖాతాకు రూ.15 లక్షలు జమ చేస్తానన మోడీ మాటలు నీటి మూటలేనని విమర్శించారు. తనకు తాను పులిగా చెప్పుకునే జగన్ బిజెపి ముందు పిల్లిగా మారారని, బిజెపి మెడలు వంచుతామన్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాని ముందు మోకరిల్లారని పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల విమర్శించారు. ఎపి న్యాయ యాత్రలో భాగంగా బాపట్ల జిల్లా కర్లపాలెంలో జరిగిన బహిరంగ సభలో ఆమె ప్రసంగించారు. రాష్ట్రానికి పదేళ్ల క్రితమే ప్రత్యేక హోదా రావాల్సి ఉందని, చంద్రబాబు, జగన్‌మోహన్‌రెడ్డి తమ స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని దిక్కుతోచని స్థితిలోకి నెట్టారని విమర్శించారు. ఏనాడూ కూడా వారు రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలని కేంద్రాన్ని అడిగిన పాపాన పోలేదన్నారు. ప్రత్యేక హోదా వచ్చి ఉంటే యువతకు ఉద్యోగాలు వచ్చి ఉండేవని తెలిపారు. రైతుల సంక్షేమాన్ని ఏ మాత్రమూ పట్టించుకోని జగన్.. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వారసుడు ఎలా అవుతారని ప్రశ్నించారు. విచిత్రమైన పేర్లతో నాసిరకం మద్యాన్ని అమ్మి ప్రజల్ని చంపేస్తున్నారని ధ్వజమెత్తారు. ఏటా జాబ్ కేలండర్ ఇస్తామన్న జగన్.. ఐదేళ్లలో ఒక్క జాబ్ కేలండర్ కూడా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. మెగా డిఎస్‌సి నిర్వహిస్తామని, ఎన్నికలకు రెండు నెలల ముందు దగా డిఎస్‌సి వేశారని మండిపడ్డారు. బాపట్ల అసెంబ్లీ నుంచి గంటా అంజిబాబును, బాపట్ల పార్లమెంట్ నుంచి జెడి శీలంను గెలిపించాలని కోరారు. సభలో మాజీ మంత్రి జెడి శీలం, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగాలి..

### - బ్రేక్ పడితే..తిరోగమనమే - నగరంలోని 41, 14 వార్డులలో గడప గడపకూ ఎంపీ భరత్



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**
రాజమండ్రి అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోందని, నిరంతరాయంగా అభివృద్ధి కొనసాగాలని రాజమండ్రి ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ ఆకాంక్షించారు. మంగళవారం నగరంలోని 41, 14 వార్డులలో 'గడప గడపకూ..' కార్యక్రమాన్ని ఎంపీ భరత్ నిర్వహించారు. ఆ వార్డుల్లోని పార్టీ నేతలు, ఇన్చార్జులు, వార్డు పెద్దలు, యువతతో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్ళి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. మహిళలు హారతులతో ఎంపీకి స్వాగతం పలికారు. విజయ తిలకం దిద్ది 'విజయోస్తు' అంటూ ఆశీర్వదించారు.వృద్ధుల వద్దకు ఎంపీ వెళ్ళి వారి పాదాలకు వినయంగా నమస్కరించి దీవెనలు తీసుకున్నారు.పెన్షన్ అందుతోందా, మందులు సక్రమంగా వేసుకుంటున్నారా లేదా అని ప్రశ్నించారు. మీ కొడుకు జగనన్న సీఎంగా ఉన్నంత కాలం మీకే లోటూ రాదన్నారు. కంటికి రెప్పలా మిమ్మల్ని కాపాడుకుంటారని, మనోధైర్యంతో ఉండాలని సముదాయించారు. భరత్ ఆప్యాయంగా పలకరించేసరికి ఆ వృద్ధులు ఆనంద బాష్పాలు రాల్చారు. మా కడుపున పుట్టిన బిడ్డలు కూడా ఈ విధంగా క్షేమ సమాచారాలు అడగడం లేదని కన్నీటి పర్యంతమయ్యారు. ప్రతీ నెలా ఏదో సమయంలో భరత్ ఇలా మా ఇంటికి వచ్చి మనుమడి మాదిరిగా ఆప్యాయంగా పలకరిస్తాడని, అందుకే ఆయనంటే వల్లమాలిన ప్రేమ అని, కలకాలం ఆయురారోగ్యాలతో, రాజకీయ ఉన్నత పదవుల్లో ఉండాలని ఆ వృద్ధ దంపతులు ఆశీర్వదించారు. నగరంలో ఎంపీగా చేసిన అభివృద్ధి పనులను వార్డు ప్రజలకు ఎంపీ వివరించారు. చేసిన అభివృద్ధి పనుల వివరాలను తెలియజేస్తూ ఫొటోలతో సహా ముద్రించిన కరపత్రాలను ఎంపీ భరత్ స్వయంగా అందజేసి మద్దతు కోరారు. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత రాజమండ్రి నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, విశ్వ నగరంగా తీర్చిదిద్దాలన్నదే నా ప్రధాన సంకల్పం అన్నారు. నేను చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయమని కోరారు. అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగాలే మీ అందరి ఆశీస్సులు, మద్దతు ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాల్సిందిగా భరత్ కోరారు.గత ఎన్నికలలో మాదిరిగా మోసపోయి సిటీ ఎమ్మెల్యే ఎన్నికలలో పొరపాటు చేస్తే అభివృద్ధి తిరోగమన దిశగా పయనిస్తుందన్నారు. ఓటును సద్వినియోగం చేసుకునే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించి 'అభివృద్ధి'కి ఓటు వేయమని ఎంపీ భరత్ కోరారు. ఈ పర్యటనలో 14వ వార్డు ఇంచార్జ్ పెంకే సురేష్ కుమార్,14 వ వార్డు పెద్దలు మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు.

# ఐదు రూపాయల డాక్టర్ రామలింగేశ్వ రావు

**విశ్వం వాయిస్ దినపత్రిక:**
ఇప్పుడంటే సి.టి. స్కాన్, లేజర్, రోబో సాంకేతికతతో ఒళ్ళంతా సూదులు గుచ్చి, లీటర్ల కొద్ది రక్తం పిండి అరవై రకాల టెస్టులు చేసి, రోగమేంటో ఆడికే అర్థంగాక, ఐరన్ తక్కువ, వెండి ఎక్కువ, సీమండి సాలట్లే, రాగి ఇంకొంచెం నీ బాడీకి అవసరం అంటూ మనకు అర్థంగాని, ఆడి మెడికల్ షాప్ బామ్మర్ది గాడి దేవతల భాషలో ఓ ఎనభై రకాల మాత్రలు, ఓ ఇరవై రకాల టానిక్కులు రాసి, నీ అస్థిపేపర్లు ఫీజుగా గుంజే ఎఫ్ ఆర్ పి ఎస్ ఒమీరిక వైద్యులు ఉన్నారు గాని, అప్పట్లో ..అప్పట్లో అంటే అప్పట్లోనే, కమ్మరిపేటే ఓ వైద్యవిశ్వవిద్యాలయము.




మన్నెపోళ్లము కదా, పురుగో, పుట్రో, పామో గీమో, కుడితే, లింగేటి తవడయ్య గారు, కానుపైతే సబ్బిత మంగమ్మ గారు, ఇక తుమ్ము మొదలు, రాచపుండు, విషజొరం, చివరకు సచ్చేడి మరణాంతక జబ్బైనా ఓకే ఒక్కడు, మన రామలింగేశ్వర రావు గారే దిక్కు.

ఓ పాత సైకిలు, ఓ జిప్పులసంచి, ముఖాన చెరగని సిరునవ్వు.. ఇదే ఇదే ఇదే మన సుట్టుపక్కల పదూళ్లకు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అప్పట్లో. నాడి చూసి వైద్యం చేయడంలో అందెవేసిన చేయి మన డాక్టర్ సార్ ది. కమ్మరిపేటలో అదే ఇల్లు, అదే ఆసుపత్రి. ఎందరిని బ్రతికించిందో ఆ ఇల్లు.

గుడికి వెళ్ళనోడు ఉండేవాడేమో గాని, ఈయనని దర్శనము చేసుకోని వాళ్ళు ఉండేవారు కారు. రాజూ, బంటూ, ఉన్నోడు, పేదోడు, పెద్ద కులపోడు, సిన్నకులపోడు ఇలా ఎవరైన సరే ఈయన చేతిలో చెయ్యిపెట్టాల్సిందే, నాడి కోసం. కొన్నేళ్లకు సైకిల్ టీవీఎస్ 50 అయ్యింది...ఈ రోజు ఊరు నాల్గు సక్రాల కారయ్యింది.
ఎడారిలో. ఆముదం మొక్కే, మహా వృక్షమన్నట్టు, సరైన వైద్యం అందుబాటులో లేని ఆ రోజుల్లో ఈయనే ప్రాణధాత. వృత్తిరీత్యా ఎంతటి నిష్ణాతులో, ఊరికి పెద్ద దిక్కో , కుటుంభ పరంగా కూడా ఆయన జాగు వారి ఇలాకాలో అంతటి పెద్దదిక్కే. జాగు రామలింగేశ్వర రావు దంపతులకు ముగ్గురు సంతానం, ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు. ఈ కుటుంభం/ఇల్లు ఇప్పుడు రాజవొమ్మంగి కి ముఖద్వారం. ఆయన సతీమణి , పెద్ద కుమారుడు, తమ్ముళ్లు, బావమరిది ఇలా అందరూ ఆయన క్షేత్రము నుండి వచ్చి మన రాజవొమ్మంగి మరియు పరిసర ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్నారు. డాక్టర్ గారితో మా కుటుంబానికి ఓ ప్రత్యేకమైన అనుబంధం ఉండేది. మాకే కాదు ఇంచుమించు అందరితో ఆయనకు అదే అనుబంధం. చెరగని చిరునవ్వు, సరదా మనిషి, మంచి సమయస్ఫూర్తి ఉన్న మాటకారి. నేటి రాజవొమ్మంగి నిర్మాణంలో జాగువారి హస్తం కూడా ఎంతో ఉంది అని అనడంలో సందేహం లేదు. రాజవొమ్మంగి నిర్మాణంలో ఎందరో మహానుభావులు.... అందులో ఒకరు కీర్తిశేషులు దివంగత శ్రీ జాగు రామలింగేశ్వర రావు . డాక్టర్ గారు భౌతికంగా మన మధ్య లేకపోయినా.... ఆయన పేరు ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచి ఉంటుంది. మరొక్కమారు డాక్టర్ గారికి అశ్రునయనాల సంతాపం. వారి కుటుంభ సభ్యులకు మ ప్రగాఢ సానుభూతి.

# 'స్టీల్' భూములు సేల్ చేయండి

**-విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలకు ముఖ్యమంత్రి ఉచిత సలహా ల-**
**స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు నిర్దిష్ట హామీ ఇవ్వని వైనం -కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ససేమిరా**
**-బిజెపికి వచ్చే ఎన్నికల్లో సీట్లు తగ్గిపోవాలని దేవుణ్ని ప్రార్థించండి అంటూ సూచన**



**విశ్వం వాయిస్ దినపత్రిక:**
'స్టీల్ భూములు సేల్ చేయండి%ణ% లేదంటే దేశంలో వచ్చే ఎన్నికల్లో బిజెపికి 230 నుంచి 240 సీట్లు మాత్రమే రావాలని దేవుణ్ణి ప్రార్థించండి' అని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులతో అన్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ సమస్యలపై విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు మంగళవారం విశాఖలోని ఎంవివి సిటీలో సిఎం జగన్‌ను కలిశారు. 15 నిమిషాలకుపైగా చర్చించినా సిఎం ఏ ఒక్క సమస్యపైనా నిర్థిష్ట హామీ ఇవ్వలేదు. స్టీల్‌ప్లాంట్ సమస్యలను వివరించాలని వెళ్లిన ఉక్కు నేతలు%ణ% భూములు అమ్ముకోవాలని ముఖ్యమంత్రి ఇచ్చిన సలహాతో అవాక్కయ్యారు. ప్రైవేటీకరణ అంశంపైనేగాక విద్యుత్ బకాయిలు, రాష్ట్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్‌కు ఇచ్చిన లీజుల పునరుద్ధరణ, విద్యుత్ బకాయిలపై సమయం ఇవ్వాలని పోరాట కమిటీ నేతలు చేసిన సూచనలపై సిఎం జగన్ చేతులెత్తేశారు.

**ఏ ఒక్క సమస్యపైనా సిఎం నిర్ధిష్ట హామీ ఇవ్వలేదు : విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ**

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ, ఇతర సమస్యలపై సిఎంతో చర్చించగా ఏ ఒక్క సమస్యపైనా నిర్ధిష్ట హామీ ఇవ్వలేదని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ముడి ఖనిజం లేకుండా చేసి, ఉత్పత్తిని తగ్గించి, కంపెనీని నష్టాల్లోకి నెట్టాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున దీన్ని అడ్డుకోవాలని పోరాట కమిటీ సిఎం జగన్‌ను కోరిందని చెప్పారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి 230 నుంచి 240 సీట్లు కంటే దాటకూడదని అందరూ దేవున్ని ప్రార్థించాలని ఉచిత సలహా ఇచ్చారని, ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణ ఆపడానికి స్టీల్ భూములు అమ్మి అప్పులు తీర్చడం ఒక్కటే పరిష్కారమని తప్పుడు పరిష్కార మార్గం సూచించారని తెలిపారు. భూములు అమ్మడం పరిష్కారం కాదని, సొంత గనులు కేటాయించడం ఒక్కటే సరైన పరిష్కారమని గతంలోనే పోరాట కమిటీ తెలియజేసిన విషయాన్ని నేతలు గుర్తు చేశారు. కానీ, రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో స్టీల్‌ప్లాంట్‌కు కేటాయించాల్సిన మైనింగ్ లీజులను సంవత్సరానికిపైగా పునరుద్ధరణ చేయలేదని తెలిపారు. దీనికి సైతం సిఎం స్పష్టమైన హామీ ఇవ్వలేదని వివరించారు. విజయనగరం జిల్లా గరివిడి మండలం గర్భాంలో మాంగనీస్ ఖనిజం, అనకాపల్లి జిల్లా దేవరాపల్లిలో క్వార్ట్జ్, సరిపల్లిలో ఇసుకకు సంబంధించి గతంలో ఉన్న లీజులను ఏడాది కాలంగా పునరుద్ధరించకపోవడంతో ఆ ఖనిజాలను స్టీల్‌ప్లాంట్ బయట నుంచి కొనుగోలు చేస్తోందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని, ఈ లీజులను వెంటనే పునరుద్ధరించాలని కోరామని పోరాట కమిటీ నాయకులు నేతలు తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఉత్పత్తవుతున్న విద్యుత్ సరిపోక అదనంగా డిస్కముల నుంచి తీసుకున్న రూ.90 కోట్లు విద్యుత్ ఛార్జీలను వెంటనే చెల్లించాలని, లేదంటే విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు ఇచ్చిన నోటీసులను నిలిపివేయించి విద్యుత్ బిల్లులు చెల్లించడానికి కొంత సమయం ఇవ్వాలని చేసిన విజ్ఞప్తికీ సిఎం నుంచి సరైన సమాధానం రాలేదని చెప్పారు. విద్యుత్ పంపిణీ, ట్రాన్స్‌మిషన్ విభాగాలు సుమారు రూ.లక్ష కోట్లు అప్పుల్లో ఉన్నందున విద్యుత్ బిల్లుల చెల్లింపునకు వెసులుబాటు కల్పించలేమని సిఎం చెప్పడం విడ్డూరంగా ఉందని నేతలు మీడియాకు తెలిపారు. సిఎంను కలిసిన వారిలో పోరాట కమిటీ ఛైర్మన్లు సిహెచ్.నరసింగరావు, డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, ఆఫీసర్స్ అసోసియేషన్ కార్యదర్శి కెవిడి.ప్రసాద్ ఉన్నారు. సుమారు ఏడాది కాలంగా విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంపై ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌తో చర్చించాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ అనేకసార్లు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఎన్నికల నేపథ్యంలో సిఎం జగన్ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధి బృందానికి కబురు పెట్టడంతో నాయకులు వెళ్లి కలిశారు.

## చంద్రన్న ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ డూపర్ అంటున్న మహిళలు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం: తెలుగు దేశం రాష్ట్ర కార్యనిర్వహణ అధికారి మెట్ల రమణబాబు స్వగృహం నందు అమలాపురం జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి అధ్యక్షతన ఈ సమావేశం ఏర్పాటు చేసినారు. అమలాపురం అసెంబ్లీ అభ్యర్థి అయితా బత్తుల ఆనందరావు పాల్గొన్నారు. ఆనందరావు మాట్లాడుతూ తెలుగు మహిళలకు చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు వివరించారు. తెలుగు మహిళలు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు చాలా బాగున్నాయంటూ మహిళలు ఆనందం వ్యక్తం చేసినారు. అధికారి వెంకటలక్ష్మి. మాకిరెడ్డి వి ఎన్ ఎస్. పూర్ణిమ. వేగిరాజు వెంకట ప్రమీల. గెల్ల మీనా కుమారి. పేరూరు విజయలక్ష్మి. ఎనమదల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన

**వర్షిని , వర్ధినిలకు బండారు అభినందనలు**



**కొత్తపేట, విశ్వం వాయిస్ దినపత్రిక:**
కొత్తపేట పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రతిభ కనబరిచిన గుబ్బల వర్షిని , వర్ధినిలను మంగళవారం నాడు ఎన్డీఏ కొత్తపేట అసెంబ్లీ అభ్యర్థి బండారు సత్యానందరావు వారి సతీమణి కమలారాణిలు అభినందించారు.కొత్తపేట గ్రామానికి చెందిన టిడిపి నాయకులు గుబ్బల మూర్తి కుమార్తెలు వర్షిని వర్ధినిలు పదవ తరగతి ఫలితాలలో అత్యధిక మార్కులతో మంచి ర్యాంకు సాధించారు.వర్ధిని 590 మార్కులతో ప్రైవేట్ పాఠశాలలో నియోజకవర్గ స్థాయిలో మొదటి స్థానం లో నిలిచారు..కవల పిల్లలుగా జన్మించిన వర్షిని %఑% వర్ధినిలు భాష్యం స్కూల్లో చదువుకున్నారు. వీరు మంచి మార్కులు సాధించడం పట్ల భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులతో పాటు పలువురి ప్రశంసలు అందుకున్నారు.టిడిపి జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి కొత్తపేట నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బండారు శీనువాస్, మండల టీడీపీ అధ్యక్షులు కంఠంశెట్టి శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి ధర్నాల రామకృష్ణ మాజీ ఏఎంసీ చైర్మన్ బండారు సత్తిబాబు టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి. మాజీ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ రెడ్డి తాతాజీ, మాజీ జెడ్పిటిసి రెడ్డి రామకృష్ణ,బండారు సందీప్ తదితరులు అభినందించారు..

## వైసిపి తీర్థం పుచ్చుకున్న భాజపా సీనియర్ నాయకులు బాపిరాజు

**పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన జక్కంపూడి గణేష్**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:**
భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పసుపులేటి బాపిరాజు వారి కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పసుపులేటి శ్రీనివాస్ తదితరులను వైసీపీలోకి సాదరంగా ఆహ్వానించినట్లు వైయస్సార్సీపి యువజన విభాగం కోఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ తెలిపారు. మంగళవారం పసుపులేటి స్వగృహంలో గణేష్ ఆధ్వర్యంలో పసుపులేటి కుటుంబానికి చెందిన పలు కుటుంబాలను వైయస్సార్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా వేసినట్లు గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, పార్టీలకు కులమతాలకు అతీతంగా అందిస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులే వైసిపి లోకి వచ్చారన్నారు. పార్టీలోకి విచ్చేసిన వారిలో పసుపులేటి కాపు, పసుపులేటి భీముడు, పసుపులేటి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి సెక్టర్ 1 అధ్యక్షులు పసుపులేటి బుల్లియ్య నాయుడు, తాడి హరిచంద్ర ప్రసాద్, ఐల రామకృష్ణ, కేతిరెడ్డి అశోక్, కటకం బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# 'బరిలో మాజీ సీఎంల వారసులు !



## ఐదు ప్రధాన పార్టీల నుండి 8 మంది పోటీ..

**విశ్వం వాయిస్ దినపత్రిక:**
సార్వత్రిక ఎన్నికలు రాష్ట్రంలో వచ్చే నెల 13న జరగనున్నాయి. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలను పరిపాలించిన మాజీ ముఖ్యమంత్రుల తనయులు పలువురు %ొ%పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలకు 8 మంది పోటీ చేస్తున్నారు. వీరు కాంగ్రెస్, బిజెపి, వైసిపి, టిడిపి, జనసేనల తరపున బరిలో ఉన్నారు. వారిలో మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి తనయుడు, మాజీ కేంద్ర మంత్రి కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి కర్నూలు జిల్లా డోన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, ఇండియా బ్లాక్ తరపున కాంగ్రెస్ అభ్యర్థి జి మద్దిలేటిలతో ఢ కొంటున్నారు. టిడిపి వ్యవస్థాపకులు, సినీ నటులు నందమూరి తారక రామారావు 1983- 1995 మధ్య పలు దఫాలు ముఖ్యమంత్రిగా పని చేశారు. ఆయన కుమారుడు నందమూరి బాలకష్ణ 2014, 2019 ఎన్నికల్లో ఉమ్మడి అనంతపురం జిల్లా హిందూపురం ఎమ్మెల్యేగా గెలిచారు. ప్రస్తుతం అక్కడి నుండే పోటీలో ఉండి హ్యాట్రిక్ సాధించాలని ఉవ్విళ్లూరుతున్నారు. ఆయనపై వైసిపి నుంచి దీపిక, ఇండియా బ్లాక్ తరపున కాంగ్రెస్ నుంచి ఇనరుతుల్లా తలపడుతున్నారు. ఇదే నియోజకవర్గం నుండి నందమూరి తారక రామారావు, ఆయన పెద్ద కుమారుడు నందమూరి హరికష్ణ అంతకుముందు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. ఎన్టీఆర్ మూడో కుమార్తె దగ్గుపాటి పురంధరేశ్వరి టిడిపి, జనసేన, బిజెపి కూటమి తరపున రాజమండ్రి బిజెపి ఎంపీ అభ్యర్థిగా పోటీకి దిగారు. అక్కడ వైసీపీ నుంచి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, ఇండియా బ్లాక్ నుండి మాజీ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పోటీలో ఉన్నారు. 1984 ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 16 వరకు నాదెండ్ల భాస్కరరావు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన తనయుడు, మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్ తెనాలి నుంచి జనసేన-టిడిపి-బిజెపి కూటమి అభ్యర్థిగా రంగంలో ఉన్నారు. 2004, 2009 ఎన్నికల్లో ఇదే నియోజకవర్గం నుండి గెలిచిన మనోహర్%ొ% ప్రస్తుత వైసిపి ఎమ్మెల్యే ఏ శివకుమార్, ఇండియా బ్లాక్ తరపున పోటీలో ఉన్న ఎస్కె బాసిత్‌లతో తలపడుతున్నారు. 1990- 1992 మధ్య కాలంలో నెల్లూరు జిల్లా వెంకటగిరి నుండి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించిన నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం ఆయన పెద్ద కుమారుడు నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి వైసీపీ నుంచి.బరిలో దిగారు. ఇక్కడ ఆయన మాజీ ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి కురుగుండ్ల రామకష్ణ, ఇండియా వేదిక తరపున కాంగ్రెస్ అభ్యర్థి పి శ్రీనివాసరావులపై పోటీచేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 1996 %-% 2019 మధ్య పలు దఫాలు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఆయన తనయుడు నారా లోకేష్ 2019లో మంగళగిరి నుంచి పోటీ చేసి ప్రస్తుత వైసిపి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి చేతిలో ఓటమి చవిచూశారు. అయితే శాసనమండలిలో ఆయనకు సభ్యత్వం కల్పించి క్యాబినెట్‌లోనూ అవకాశమిచ్చారు. తాజా ఎన్నికల్లో లోకేష్ మరోసారి పోటీ చేస్తుండగా, వైసీపీ నుంచి ఎం.లావణ్య, కాంగ్రెస్ వేదిక తరపున సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకర్ ప్రధాన ప్రత్యర్థులుగా ఎన్నికల రంగంలో ఉన్నారు. 2004 నుంచి 2009 వరకు ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమారుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పులివెందుల నుంచి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. టిడిపి నుంచి బీటెక్ రవి బరిలోకి దిగారు. ఆయన గత ఎన్నికల్లోనూ జగన్‌తో తలపడ్డారు. ఇక్కడ ఇండియా వేదిక తరపున కాంగ్రెస్ నుండి మూలంరెడ్డి ధృవకుమార్‌రెడ్డి పోటీలో ఉన్నారు. కడప పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తె, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పోటీ చేస్తున్నారు. ఇక్కడ ప్రస్తుత వైసిపి.,ఎంపి, ఆమె సోదరుడైన వైఎస్ అవినాష్‌రెడ్డి, టిడిపి-బిజెప-జనసేన కూటమి అభ్యర్థి భూపేష్‌రెడ్డిలతో ఆమె తలపడుతున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో%ొ%ఇలా.. మాజీ ముఖ్యమంత్రుల వారసులు పోటీలో ఉండడం ఆసక్తికరంగా మారింది.

# పిఠాపురం... గరం గరం

## పాగాకై శ్రమిస్తున్న పవన్

## శ్రీ లోకల్ కార్డుతో వైసిపి అభ్యర్థి వంగ గీత

## శ్రీ పోటీలో 'ఇండియా' నుంచి కాంగ్రెస్ అభ్యర్థి



**విశ్వం వాయిస్ దినపత్రిక:**
జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కాకినాడ జిల్లా పిఠాపురం నుంచి టిడిపి-జనసేన-బిజెపి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తుండడంతో ఇక్కడి రాజకీయాలు హాట్ టాపిక్ గా మారాయి. గడచిన ఎన్నికల్లో భీమవరం, గాజువాక స్థానాల నుంచి పోటీ చేసిన పవన్ రెండు చోట్లా ఓటమిని చవిచూశారు. ఈసారి ఒక నియోజకవర్గం నుంచి మాత్రమే పోటీ చేస్తుండడంతో ఏం జరుగుతుందో అనే ఆసక్తి అందరిలోనూ కనిపిస్తోంది. పవన్ కళ్యాణ్ విజయంపై ఆ పార్టీ శ్రేణులు భారీ అంచనాలు పెట్టుకుని పని చేస్తున్నాయి. అధినేత విజయమే లక్ష్యంగా సాయిశక్తులా కషి చేస్తున్నాయి. మరోవైపు అధికార వైసిపి నుంచి కాకినాడ ఎంపీ వంగా గీత బరిలో ఉన్నారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్‌గా, రాజ్యసభ సభ్యురాలిగా, ఎంఎల్ఎగా, ఎంపీగా పనిచేసిన ఆమె పోటీ చేసిన సందర్భాలన్నింటిలోనూ ఒకసారి కూడా ఓటమిని చవి చూడలేదు. ఈ నేపథ్యంలోనే వైసిపి తన వ్యూహాలను అమలు చేసే ప్రయత్నాల్లో కనిపిస్తోంది. ఇండియా బ్లాక్ తరపున కాంగ్రెస్ అభ్యర్థి మాదేపల్లి సత్యానందరావు పోటీ పడుతున్నారు. పిసిపి అధ్యక్షురాలు ప్రకటించిన తొలి జాబితాలోనే పిఠాపురం అభ్యర్థి పేరు ప్రకటించారు. దీంతో పిఠాపురంలో పాగా వేసేదెవరు? అనే చర్చ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతోంది.

### అనూహ్యంగా..

గత ఎన్నికల్లో పోటీచేసిన ఏదొక నియోజకవర్గం నుంచి పవన్ పోటీ చేసే అవకాశం ఉందని తొలుత అందరూ భావించారు. అనంతరం పాలకొల్లు, తిరుపతి అని ప్రచారం సాగింది. కాని అనూహ్యంగా పిఠాపురం నుంచి పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో జిల్లాలో రాజకీయాలు వేడెక్కాయి. ప్రకటన చేసినప్పటి నుంచి ఆయన ఇక్కడ తరచూ పర్యటనలు చేస్తున్నారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న గొల్లప్రోలు మండలం చేబ్రోలులో ఒక ఇంటిని సైతం అద్దెకు తీసుకుని అక్కడి నుంచే తన కార్యకలాపాలను సాగిస్తున్నారు. పిఠాపురాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆయన ఓటర్లకు హామీ ఇస్తున్నారు. ఇక్కడే స్థిర నివాసం కూడా ఏర్పాటు చేసుకుంటానని, ఆధ్యాత్మిక రాజధానిగా కూడా అభివృద్ధి చేస్తానని చెబుతున్నారు. ఇటీవల చేబ్రోలులో జరిగిన సభలో నియోజకవర్గ సమస్యలపై మేనిఫెస్టోను ప్రకటించారు. పవన్ కళ్యాణ్ సోదరుడు, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె నాగబాబు ఇక్కడే ఉంటూ ఇతర పార్టీల నుంచి వలసలపై దృష్టి సారించారు. మంగళవారం పవన్ కళ్యాణ్ నామినేషన్ సందర్భంగా భారీ ఎత్తున జనసేన శ్రేణులు హాజరు కావడంతో పవన్ విజయ అవకాశాలపై చర్చ మొదలైంది. ఇక్కడ ఎలాగైనా పాగా వేయాలనే లక్ష్యంతో పవన్ కళ్యాణ్ ఉన్నారు. టిడిపి ఇన్‌ఛార్జి, టిడిపి టిక్కెట్ ఆశించిన మాజీ ఎంఎల్ఎ ఎస్‌విఎస్ఎన్.వర్మతో సఖ్యతకు ప్రయత్నిస్తున్నారు. తగ్గాల్సిన చోటల్లా తగ్గుతూ నెగ్గకు రావాలనే తపనతో ముందుకు సాగుతున్నారు.

### వ్యూహాలకు వైసిపి పదును

భిన్న తీర్పులకు చరిత్ర కలిగిన పిఠాపురం నియోజకవర్గంలో మళ్లీ పాగా వేయాలనే లక్ష్యంతో వైసిపి అభ్యర్థి వంగా గీత ప్రచారంలో పాల్గొంటున్నారు. పిఠాపురంతో తనకు ఎంతో అనుబంధం ఉందని, లోకల్‌గా ఉన్న తనకు స్థానిక సమస్యలపై ఎంతో అవగాహన ఉందని ఆమె ప్రజలకు చెప్పుకొస్తున్నారు. ఎంపీగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికే చేపట్టానని, పరిశ్రమల స్థాపనకు భవిష్యత్తులో కృషి చేస్తానంటూ హామీ ఇస్తున్నారు. అన్ని సామాజిక వర్గాల నుంచి మంచి ఆదరణ ఉందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాగా ఇక్క పవన్ బరిలోకి దిగడంతో ఎలాగైనా గెలవాలని వైసిపి అధిష్టానం ప్రత్యేక దృష్టి పెట్టింది. ముఖ్య నేతలకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించి వ్యూహాలను అమలు చేస్తోంది.

### పవన్‌కళ్యాణ్‌కు స్థిర, చరాస్తులు మొత్తం రూ.136.06 కోట్లు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి
పిఠాపురం అసెంబ్లీ నుంచి జనసేన అభ్యర్థిగా ఉన్న పవన్‌కళ్యాణ్‌కు స్థిర, చరాస్తులు మొత్తంగా రూ.136.06 కోట్ల విలువ చేసే ఆస్తులు ఉన్నట్టు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన దాఖలు చేసిన అఫిడవిట్ లో తన ఆస్తులతో పాటుగా కుటుంబ సభ్యుల పేర్లతో ఉన్న ఆస్తుల వివరాలు వెల్లడించారు. తన పేరుతో బ్యాంకు నిల్వలు, బాండ్లు, వెహికల్స్, బంగారం వంటివి రూ.41.65 లక్షల విలువ చేసే ఆస్తులున్నాయి. అందులో రూ.2 కోట్ల విలువ చేసే 1,680 గ్రాముల బంగారం, డైమండ్లు కూడా ఉన్నాయి. తన భార్య కొణిదెల అన్నా పేరుతో 215 గ్రాముల బంగారం సహా మొత్తం రూ.1.22 కోట్ల విలువైన ఆస్తులున్నాయి. వాటితో పాటుగా స్థిరాస్తులుగా రూ.94.41 కోట్ల విలువైన వ్యవసాయ, వ్యవసాయేతర భూములు కూడా ఉన్నాయి. తన భార్య పేరుతో మరో రూ.1.95 కోట్ల ఖరీదైన భూములున్నట్టు పవన్ వెల్లడించారు. కొణిదెల పోలిన, మార్క్ శంకర్ల పేరుతో ఒక్కొక్కరికీ రూ.11 కోట్ల ఖరీదైన భూములున్నట్టు పేర్కొన్నారు. అలాగే రూ.65.76 కోట్లకు పైగా అప్పులు ఉన్నట్టు అఫిడవిట్‌లో ప్రస్తావించారు. పవన్‌కి అప్పు ఇచ్చిన వారిలో మైత్రీ మువీ మేకర్స్, డివివి ఎంటర్ టైన్‌మెంట్స్, హారిక అండ్ హాసిని క్రియేషన్స్‌తో పాటుగా చిరంజీవి భార్య కొణిదెల సురేఖ కూడా ఉన్నారు. నెల్లూరు సెయింట్ జోసెఫ్ స్కూల్లో 1984లో తాను పదో తరగతి పాస్ అయినట్టు ప్రస్తావించిన పవన్ తనకు 10 కార్లు, ఒక హార్లీ డేవిడ్ సన్ బైక్ ఉన్నట్టు అఫిడవిట్ లో తెలిపారు.

# ఇండియా కూటమి విస్తృత ప్రచారం



ఇండియా కూటమి విస్తృత ప్రచారంప్రజాశక్తి- తిరుపతి సిటి ఇండియా కూటమి సిపిఐ అభ్యర్థి పి.మురళి ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఎస్టీవి నగర్, న్యూ ఇందిరానగర్, ఎయిర్ బైపాస్ రోడ్డు ప్రాంతాలలో ఇంటింటి ప్రచారాన్ని, సిపిఐ సీనియర్ నేత బి.తులసేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర నేత, సీపిఐ సీనియర్ నాయకులు, తులసేంద్ర మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు లాభసాటిగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కారుచౌకగా అమ్మి వేయడం బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికులను కట్టు బానిసలు చేయడం జరిగిందని అలాంటి బీజేపీని దేశం నుండి తరిమి కొట్టాలన్నారు. దేశంలో కాంగ్రెస్ నాయకత్వంలో 26 రాజకీయ పార్టీలు కలిసి ఇండియా కూటమిని ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా రాష్ట్రంలో కాంగ్రెస్ సిపిఐ, సిపిఎం ఆమ్‌ఆద్మీ వికేసి పార్టీలు కలిసి తిరుపతిలో సీపీఐ పార్టీ అభ్యర్థిని నిలబెట్టడం జరిగిందని అందరం కలిసి మురళిని గెలిపించుకోవడం ద్వారా తిరుపతి అభివద్ధి చెందుతుందని పేర్కొన్నారు. సిపిఐ అభ్యర్థి పి.మురళి మాట్లాడుతూ వైసిపి పాలనలో మురికివాడల పరిస్థితి కడు దయనీయంగా వుందని, దానికి నిదర్శనం ఎస్టీవి నగర్, న్యూ ఇందిరా నగర్ వాసులకు కనీస వసతులు కల్పించక పోవడమేనన్నారు. నేటికీ ఇరుకైన రోడ్లు, అస్తవ్యస్తంగా పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా వుందని తెలిపారు. లైబ్రరీ సెస్ కడుతున్నా లైబ్రరీలు మూసివేయడం కార్పోరేషన్ నిర్లక్ష్యమన్నారు. తిరుపతి ఎంఎల్ఏగా గెలిపిస్తే నగర సమగ్రాభివద్ధికి కషి చేస్తానని పేర్కొన్నారు. మునిసిపల్ కార్మికులకు ఇంటి స్థలాలు, పక్కా ఇండ్లు నిర్మాణానికి కషి చేస్తానని తెలిపారు. రాష్ట్రం నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అలాగే రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన బిజెపి ప్రభుత్వంతో మిలాకత్ అయిన తెలుగుదేశం జనసేన పార్టీల కూటమిని చిత్తుచిత్తుగా ఓడించవలసిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి.జనార్ధన్, నగరి కార్యదర్శి విశ్వనాథ్, సిపిఎం నగర్ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ఎఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు, చంద్రశేఖర్ రెడ్డి, రాధాకష్ణ, సిపిఎం నాయకులు మాధవకష్ణ, వేణుగోపాల్, బుజ్జి, వాసు, వెంకటేష్, సిపిఐ నాయకులు బండి చలపతి, ఎన్‌డి రవి, శ్రీరాములు పాల్గొన్నారు.

# పెగాసిస్ ప్రకంపనలు

## ఎన్నికల ముందు రచ్చ

## బిజెపి, బిఆర్ఎస్, టిడిపి, -వైసిపి బెంబేలు




**విశ్వం వాయిస్ దినపత్రిక:**
రాజకీయాల్లో, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో పెగాసిస్ ప్రకంపనలు బిజెపి, బిఆర్ఎస్, టిడిపి, వైసిపి.. నాలుగు పార్టీలనూ దడ పుట్టిస్తున్నాయి. గత పదేళ్లల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, తెలంగాణాలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్, ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న టిడిపి, వైసిపిలు తమ రాజకీయ ప్రత్యర్థుల ఫోన్ల ట్యాపింగ్, హ్యాకింగ్‌నకు పాల్పడ్డాయని పరస్పర ఆరోపణలెదుర్కొంటున్నాయి. అందుకు అధునాతన సాంకేతిక పరికరాలను, పెగాసిస్ స్పైవేర్ వంటి వాటిని అనధికారికంగా వినియోగించారని విమర్శలొస్తున్నాయి. ఇజ్రాయిల్ దేశానికి చెందిన ఎన్ఎస్ఓ అనే సంస్థ పెగాసిస్ స్పైవేర్‌ను రూపొందించి, ముప్పైకిపైగా దేశాలకు విక్రయించిందని, ఆయా దేశాల్లోని పలువురు రాజకీయ నాయకుల, హక్కుల కార్యకర్తల, న్యాయవాదుల, జర్నలిస్టుల ఫోన్లను హ్యాక్ చేశారని 2022లో మీడియా బయట పెట్టింది. పెగాసిన్‌ను ఇండియాకు కూడా సరఫరా చేశారని, అక్కడ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, పశ్చిమబెంగాల్ సిఎం మమత, సహా పలు పార్టీల నేతల, జర్నలిస్టుల, హక్కుల కార్యకర్తల వంటి వారి ఫోన్లను హ్యాక్ చేశారని దుమారం లేచింది. స్పైవేర్‌ను తయారు చేసిన ఇజ్రాయిల్ సంస్థ ఎన్ఎస్ఓ 'తాము ప్రభుత్వ సంస్థలకే అమ్మాం' అని ప్రకటించడంతో మోడీ ప్రభుత్వం కొనుగోలు చేసిందని విపక్షాలు అప్పట్లో పార్లమెంట్‌ను స్తంభింపజేశాయి. మోడీ సర్కారు నోరు మెదపలేదు. అనంతరం ఇజ్రాయిల్‌లో దర్యాప్తు ప్రారంభించడంతో మరొకసారి ఇక్కడి ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో నిలదీసినా కేంద్ర సర్కారు సమాధానం ఇవ్వలేదు.

### తెలంగాణాలో ఫోన్ ట్యాపింగ్ కేసులతో

తెలంగాణాలో కాంగ్రెస్ సర్కారు వచ్చాక గడచిన పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నేతల, వ్యాపారుల ఫోన్లు ట్యాప్ అయ్యాయని విచారణలో తేల్చింది. పలువురు పోలీస్ అధికారులను అరెస్ట్ చేసింది. తెలంగాణాలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం బయట పడటంతో ఎపిలో కూడా తమ ఫోన్లను వైసిపి సర్కార్ ట్యాప్ చేసిందని టిడిపి నేత నారా లోకేష్ పోలీసులకు, ఇసికి ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా టిడిపి ప్రభుత్వం పెగాసిస్‌ను ప్రయోగించి ప్రతిపక్షంలో ఉండగా తమ ఫోన్లు ట్యాప్ చేసిందని ఇంతకుముందు అసెంబ్లీలో వైసిపి చర్చ లేవదీసింది. అప్పటి ఇంటెలిజెన్స్ చీఫ్ ఎబి వెంకటేశ్వరరావు ఇజ్రాయిల్ నుంచి పెగాసిన్‌ను కొనుగోలు చేశారని ఆరోపించింది. ఆ విషయాన్ని గుర్తు చేస్తూ ఇప్పుడు వైసిపి నేతలు టిడిపిపై విమర్శలు చేస్తున్నారు. అలాగే తెలంగాణాలో ఓటుకునోటు కేసు విషయంలో తమ ఫోన్లను అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ట్యాప్ చేసిందని నాటి ఎపి టిడిపి ప్రభుత్వం కేసులు పెట్టింది.

**అందరి వేళ్లూ బిజెపి వైపే**

ఈ మొత్తంలో ట్విస్ట్ ఏంటంటే%ొ% ఇజ్రాయిల్ సంస్థ తాము ప్రభుత్వ సంస్థలకే స్పైవేర్‌ను అమ్మానంది. ఒక దేశం నుంచి ఇంకో దేశం స్పైవేర్‌ను కొనుగోలు చేయాలంటే కేంద్రం ఆధ్వర్యంలోనే జరుగుతుంది. దాంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, బిఆర్ఎస్, టిడిపి, వైసిపి నలుగురూ కలిసే అక్రమంగా తమ ప్రత్యర్థుల ఫోన్ ట్యాపింగ్‌లకు పాల్పడ్డారని ప్రజలు అనుమా నిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు కర్ణాటకలో కాంగ్రెస్-జెడిఎస్ సంకీర్ణ ప్రభుత్వాన్ని కూల్చడానికి, ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న ఇతర రాష్ట్రాల్లో ఆ ప్రభుత్వాలను అస్థిర పర్చడానికి, పడగొట్టడానికి బిజెపి ఫోన్ ట్యాపింగ్, హ్యాకిం గ్‌లకు పాల్ప డిందని ఆయా రాష్ట్రాల్లోని విపక్ష నేతలు ఎప్పటి నుంచో ఆరోపిస్తున్నారు.

# కూటమి కుట్రలను తిప్పికొట్టాలి

## పేదల కోసం 40 సంక్షేమ పథకాలు అమలు చేశాం




**విశ్వం వాయిస్ దినపత్రిక:**
కూటమి కుట్రలు, కుతంత్రాలతో తాము యుద్ధం చేస్తున్నామని, చంద్రబాబు, పవన్ కుట్రలను తిప్పికొట్టాలని సిఎం జగన్ అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రజల కలలను సాకారం చేసే దిశగా పథకాలు రూపొందించామని చెప్పారు. ప్రజల కలలను మోసాలతో వంచించడమే పనిగా పెట్టుకున్న బాబుకు, ఆ కూటమికి బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధం కావాలన్నారు. విజయనగరం జిల్లా చెల్లూరు వద్ద నిర్వహించిన సిద్ధం సభలో, విశాఖపట్నం పెద్దిపాలెం చెన్న కన్వెన్షన్ హాల్‌లో వైసిపి సోషల్ మీడియా విభాగంతో ముఖాముఖిలో ఆయన మాట్లాడుతూ.. 'వస్తువులు ఎత్తుకుపోతే దొంగల ముఠా అంటాం. బెదిరించి దోచుకునే వారిని దోపిడీ ముఠా అంటాం. ఎన్నికలప్పుడు మోసం చేసి, మోసపూరిత చరిత్ర మూడు పార్టీల కూటమిని ఏమనాలి' అని ప్రశ్నించారు. తమ పాలనలో సుమారు 40 రకాల సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. రాష్ట్రంలో పేదరికం కారణంగా పిల్లలను పాఠశాలలకు పంపలేని పరిస్థితిని తమ పాదయాత్ర, ఓదార్పు యాత్రల్లో చూశామని, అలాంటి నిరుపేదల కలలను నిజం చేయడానికే జగనన్న అమ్మ ఒడి పథకం ద్వారా తల్లుల ఖాతాల్లో నగదు జమచేశామని చెప్పారు. ప్రజల కలలను నెరవేర్చేందుకు 130సార్లు బటన్ నొక్కానని అన్నారు. సిబిఎస్ఇ నుంచి ఐబి వరకూ ప్రయాణం చేసేలా అభివృద్ధి చేశామని తెలిపారు. ఎంతమంది వచ్చినా విజయం తమదేనని ధీమా వ్యక్తం చేశారు. కొద్ది రోజుల క్రితం కూటమి కార్యకర్తలు గీతాంజలిని దారుణంగా ట్రోల్ చేసి వేధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో టిడిపి, జనసేన, బిజెపి దిగజారి వ్యవహరిస్తున్నాయని, గీతాంజలి వ్యవహారమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. సిఎం వచ్చి నేరుగా విశాఖలో కూర్చుంటే ఈ ప్రాంతం బెంగళూరు, హైదరాబాద్, చెన్నరులతో పోటీపడే స్థాయికి వెళ్తుందని చెప్పారు. రాష్ట్రానికి విశాఖపట్నం డెస్టినేషన్ అవుతుందని చెప్పారు. సభలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బత్స సత్యనారాయణ, విశాఖపట్నం పార్లమెంట్ అభ్యర్థి బత్స ఝాన్సీలక్ష్మి, విజయనగరం పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థులు పాల్గొన్నారు.

సినీ వాయిస్ CINEMA

# లేటెస్ట్ అప్‌డేట్..

## ఫస్ట్ సింగిల్ రిలీజ్ అప్పుడే



సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ నటిస్తొన్న 'పుష్ప: ది రూల్' కోసం వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకులు, అభిమానులు ఎదురు చూస్తున్నారు. అల్లు అర్జున్ పుట్టినరోజు (ఏప్రిల్ 8న) సందర్భంగా మూవీనుంచి మాస్ క్లాసిక్ టీజర్ రిలీజ్ చేసి అభిమానులను అలరించారు. ఇక తాజగా, ఈ మూవీ ఫస్ట్ సింగిల్‌ను రేపు సాయంత్రం 4:05 కు రిలీజ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఈ సినిమాలో రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తుండగా.. ఫహద్ ఫాసిల్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేష్, ధనంజయ, జగపతి బాబు, ప్రకాష్ రాజ్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందిస్తున్నాడు. ఈ సినిమా ఇది ఆగస్ట్ 15 న థియేటర్లలోకి రానుంది .

## పొట్టి గౌన్ లో పెద్ద పాప



సీరత్ కపూర్ టాలీవుడ్ కి పరిచయం అవసరం లేని పేరు. 'రన్ రాజా రన్' తో పరిచయమైన అమ్మడు అటుపై కొన్నాళ్ల పాటు వేగంగా సినిమాలు చేసింది. ఇటీవలే రిలీజ్ అయిన 'భామా కలాపం' తో ప్రేక్షకుల్ని పలకరించింది. ఇది నాలుగేళ్ల తర్వాత చేసిన సినిమా. ఓటీటీలో రిలీజ్ అవ్వడంతో పెద్దగా రీచ్ అవ్వలేదు. మరి ప్రస్తుతం సీరత్ అప్ డేట్ ఏంటి? అంటే చేతిలో అవకాశాలైతే లేవు. సీరియస్ గా ప్రయత్నాలు చేస్తున్నా ఫలించడం లేదు. మధ్యలో బాలీవుడ్ డెబ్యూ జిడ్ తర్వాత రెండేళ్ల క్రితం మరో హిందీ సినిమా చేసింది గానీ పనవ్వలేదు. ఆ రకంగా అమ్మడు రెండు భాషల్లోనూ బిజీగా లేదనే చెప్పాలి. ప్రస్తుతం కొత్త అవకాశాల కోసం సీరియస్ గానే ట్రై చేస్తుంది గానీ ఛాన్సులు రావడం లేదు. కొత్త భామల నుంచి పోటీని ఎదుర్కోవడంలో విఫలమవుతుంది. కానీ సోషల్ మీడియాలో మాత్రం యమా యాక్టివ్. ఎప్పటికప్పుడు కొత్త ఫోటోలతో కుర్రాళ్ల అటెన్షన్ డ్రా చేస్తుంది. తాజాగా అమ్మడు మరో హాట్ ఫోటోతో నెట్టింట్లోకి వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలే తనలో సూపర్ హాట్ సెన్సేషన్ మరోసారి బయటకు తెచ్చింది. క్లీవేజ్ బ్యూటీతో కాక పుట్టిచే భంగిమతో నాకెవ్వరు సాటి అనిపిస్తుంది. బెడ్ పై పడుకుని దిగిన సెల్ఫీని పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. సీరత్ బ్యూటికి యువత ఫిదా అవుతుంది. అమ్మడి అందాన్ని అభిమానులు తనివి తీరా ఆస్వాదిస్తున్నారు.

## మళ్లీ వాయిదాపడ్డ నారా రోహిత్ సినిమా




టాలీవుడ్ హీరో నారా రోహిత్ నటించిన పొలిటికల్ సూపర్ హిట్ మూవీ "ప్రతినిధి". ఈ మూవీకి సీక్వెల్ గా "ప్రతినిధి 2" వస్తొంది. ఈ మూవీకి జర్నలిస్ట్ మూర్తి దర్శకత్వం వహిస్తున్నారు. ఇది వరకే పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రం ఎట్టకేలకి ఈ ఏప్రిల్ 25న రిలీజ్ రావాల్సి ఉంది. అయితే, లేటెస్ట్ గా డేట్‌ని కూడా వాయిదా వేసినట్టు మేకర్స్ కన్ఫర్మ్ చేశారు. కొత్త రిలీజ్ డేట్ ని త్వరలోనే ప్రకటిస్తామని తెలియజేసారు. మరి ఈ డేట్ ఎప్పుడు వస్తుందో చూడాలి. ఇక ఈ సినిమాలో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తుండగా.. వానర ఎంటర్టైన్మెంట్స్ అలాగే రానా ఆర్ట్స్ బ్యానర్లపై సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

## సీక్వెల్ పోస్టర్ అధుర్స్ !




ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన హనుమాన్ సినిమా భారీ బ్లాక్ బస్టర్ అయింది. ఇక ప్రస్తుతం ఈ సినిమాకు సీక్వెల్ 'జై హనుమాన్ ని తెరకెక్కిస్తున్నారు. హనుమాన్ సృష్టించిన ప్రభంజనంతో జై హనుమాన్ పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ సినిమాకి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఇదిలా ఉంటే తాజాగా ఈ మూవీకి సంబంధించిన పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈరోజు హనుమాన్ జయంతి సందర్భంగా చిత్ర బృందం కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఇటీవలే శ్రీరామనవమి సందర్భంగా కూడా అద్భుతమైన పోస్టర్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇక ఈ సినిమాని 3డి ఫార్మాట్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు వెల్లడించారు.

క్రీడా వాయిస్

## ఓపెనర్లుగా రోహిత్, కోహ్లి ఆడాలి సౌరవ్ గంగూలీ



కోల్‌కతా: టి20 ప్రపంచకప్-2024కు టీమిండియా ఓపెనింగ్ జోడి గురించి బిసిసిఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. రోహిత్ శర్మతో కలిసి విరాట్ కోహ్లి ఇన్నింగ్స్ ఆరంభిస్తే బాగుంటుందని, యశస్వి జైస్వాల్ కూడా రేసులో ఉన్నాడనే విషయం కూడా మర్చిపోద్దని పేర్కొన్నాడు. టి20 ప్రపంచకప్‌కు జట్టు ఎంపికకు ఐపిఎల్-2024 ప్రదర్శన కీలకం కానుందన్నాడు. ముంబయి ఇండియన్స్ తరపున రోహిత్ శర్మ, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తరపున విరాట్ కోహ్లి ఇన్నింగ్స్ ఆరంభిస్తున్న ప్రస్తుత తరుణంలో వీరి ప్రదర్శన ఆధారంగా వీరిని ఎంపిక చేయాలని గంగూలీ కోరాడు. ఈ సీజన్ ఐపిఎల్‌లో కోహ్లి ఎనిమిది మ్యాచుల్లో 379 పరుగులతో టాప్ స్కోరర్‌గా కొనసాగుతున్నాడు. అతడి ఖాతాలో ఇప్పటికే ఓ సెంచరీ(113నాటౌట్) కూడా ఉంది. మరోవైపు.. రోహిత్ శర్మ కూడా శతకంతో చెలరేగాడు. ఎనిమిది మ్యాచ్‌లలో కలిపి అతడు 303 పరుగులు చేశాడు. ఇక రాజస్తాన్ రాయల్స్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ ఆరంభంలో తడబడ్డా ముంబయి ఇండియన్స్‌తో సోమవారం జరిగిన మ్యాచ్‌లో అజేయ సెంచరీ(104)తో రేసులోకి వచ్చాడు. కాగా మే 26న ఐపిఎల్-2024 ముగియనుండగా.. జూన్ 2నుంచి అమెరికా- వెస్టిండీస్ వేదికగా టి20 ప్రపంచకప్ టోర్నీ ఆరంభం కానుంది. జూన్ 5న టీమిండియా తమ తొలి లీగ్ మ్యాచ్‌ను ఐర్లాండ్‌తో తలపడనుంది.

**వికెట్ కీపర్‌గా పంత్ బెస్ట్: రికీ పాంటింగ్**

టి20 ప్రపంచకప్‌కు ఈనెలాఖరులోపు ప్రకటించాల్సి ఉన్న ప్రస్తుత తరుణంలో ఢిల్లీ క్యాపిటల్స్ కోచ్ రికీ పాంటింగ్ తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. భారత జట్టు వికెట్ కీపర్‌గా రిషబ్ పంత్‌ను ఎంపికచేయడం ఉత్తమమని పేర్కొన్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌కు సారథి, బ్యాటర్‌గా పంత్ అద్భుతంగా వర్కట్ చేస్తున్నాడని, గాయాలనుంచి పూర్తి కోలుకున్నాడని అన్నాడు. 27న టి20 ప్రపంచకప్‌కు టీమిండియా జట్టును బిసిసిఐ ప్రకటిస్తుందన్న విషయం తెలిసిందే.

## భారీ ఛేదనలో చెలరేగిన స్టోయినిస్.. ఉత్కంఠ పోరులో లక్నో విజయం



చెన్నై చిదంబరం స్టేడియం వేదికగాలో సీఎస్‌కే తో తలపడిన లక్నో సూపర్ జెయింట్స్ ఘన విజయం సాధించింది. చెపాక్‌లో భారీ ఛేదనకు దిగిన లక్నో.. చెన్నైపై లక్నో 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. సీఎస్‌కే నిర్దేశించిన 211 పరుగుల ఛేదనలో లక్నో జట్టుకు ఆదిలోనే షాక్ తగిలింది. ఓపెనర్లు క్వింటన్ డి కాక్ (0), కేఎల్ రాహుల్ (16) వెనుదిరిగారు. ఈ క్రమంలో మార్కస్ స్టోయినిస్ సెంచరీతో విజృంభించాడు.

63 బంతుల్లో 124 పరుగుల (నాటౌట్)తో చెలరేగిపోయాడు. మరోవైపు నికోలస్ పూరన్ (15 బంతుల్లో 34 పరుగులు), దీపక్ హుడా (6 బంతుల్లో 17 పరుగులు (నాటౌట్)) స్టోయినిస్‌కు మంచి సపోర్ట్‌గా నిలిచారు. దీంతో చెన్నై జట్టు నిర్దేశించిన 211 పరుగుల లక్ష్యాన్ని 3 బంతులు మిగిలి ఉండగానే నాలుగు వికెట్లు కోల్పోయి.. 6 వికెట్లతో గెలుపొందింది లక్నో. ఇక ఈ విజయంతో పాయింట్స్ టేబుల్‌లో 5వ స్థానంలో ఉన్న లక్నో 4వ స్థానానికి చేరుకుంది.

## ప్రొఫెషనల్ స్క్వాష్‌కు సౌరవ్ ఘోషల్ వీడ్కోలు



న్యూఢిల్లీ: భారత స్టార్ స్క్వాష్ ఆటగాడు సౌరవ్ ఘోషల్ ప్రొఫెషనల్ స్క్వాష్‌కు వీడ్కోలు పలికాడు. 37ఏళ్ల సౌరవ్ సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించాడు. 22ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌కు గుడ్‌బై చెబుతున్నట్లు ఆ ప్రకటనలో తెలిపాడు. '22 ఏళ్ల క్రితం నా కెరీర్ మొదలైంది. అప్పుడు ప్రొఫెషనల్ స్కాష్‌లో సుదీర్ఘ కాలం ఆడతానని అనుకోలేదు. కానీ, ప్రతి దానికి ముగింపు ఉంటుంది. ప్రొఫెషనల్ స్కాష్ అసోసియేషన్(పిఎస్ఎ)కు రిటైర్మెంట్ ప్రకటిస్తున్నా' అని తెలిపాడు. అయితే, ఇది స్క్వాష్‌కు పూర్తిగా వీడ్కోలు పలికినట్టు కాదని, తాను దేశం తరపున మరికొంత కాలం ఆడతానని పేర్కొన్నాడు. కాగా, ఘోషల్ తన కెరీర్‌లో 10పిఎస్ఎ టైటిల్స్ సాధించాడు. అంతేకాకుండా, టాప్-10 వరల్డ్ ర్యాంకింగ్స్‌లో నిలిచిన ఏకైక భారత ఆటగాడు అతనే. వరల్డ్ డబుల్స్ చాంపియన్‌షిప్-2022లో మిక్స్‌డ్ డబుల్స్ కేటగిరీలో సౌరవ్ స్వర్ణం సాధించాడు. అదే ఏడాది కామన్వెల్త్ గేమ్స్‌లో మిక్స్‌డ్ డబుల్స్, సింగిల్స్ కేటగిరీల్లో కాంస్యం సాధించగా.. ఆసియా క్రీడల్లో టీమ్ ఈవెంట్‌లో స్వర్ణం, సింగిల్స్‌లో రజతం గెలుచుకున్నాడు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com